


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 4 మే 2025 పేజీలు 12


## సన్న బియ్యం పంపిణీ
# చారిత్రాత్మక నిర్ణయం

- హిమాయత్ నగర్‌లో సన్న బియ్యం పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన మంత్రి



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : దేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా సన్న బియ్యం తినాలని తెలంగాణ ప్రభుత్వం ఉగాది పండగ నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొన్ని రోజులుగా హైదరాబాద్ లో ఎన్నికల కోడ్ ఉన్నందున సన్న బియ్యం పంపిణీ చేయలేక పోయిందని తెలిపారు. శనివారం హిమాయత్ నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో స్ట్రీట్ నెంబర్ 14లో చౌక ధరల దుకాణం నెం.602లో మంత్రి ముఖ్య అతి థిగా పాల్గొని ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద మిగతా 2లో

# చలో బస్ భవన్ సక్సెస్

- ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం : ఆర్‌డి చంద్రశేఖర్
- కార్మికులపై అధికారుల వేధింపులు స్వస్తి పలకాలి
- కార్మికుల భద్రతకు సంస్థ భరోసా కల్పించాలి
- సమ్మె వద్దు చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకుందాం
- ప్రధాన కార్యదర్శి కే రాజు రెడ్డి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఛలో బస్సుఆర్టీసీ కార్మికుల సమస్యల పైన ఐఎన్టీయుసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఐఎన్టీయుసి నాయకత్వం తో ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్ భవన్ కార్యక్రమం సక్సెస్ అయినట్లు సంఘం నాయకులు ప్రకటించారు. రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో జి అబ్రహం అధ్యక్షతన అడిషనల్ జనరల్ సెక్రెటరీ డి గోపాల్ స్వాగతం ఉపన్యాసం నిర్వహించారు.కార్యక్రమమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్టియసి మిగతా 2లో

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయం
### ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాలనీలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ వార్డులోని కేటీఆర్ కాలనీలోని పార్కు లో మౌళిక వసతుల కల్పనపై నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మిగతా 2లో

## బంజారాహిల్స్‌లో స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ స్థలాన్ని
# ప్రజల అవసరాలకు వినియోగిస్తాం



**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్ రోడ్డు నెం.12 ఏ.సి.బి. కార్యాలయం ముందుగల,కబ్జాకు గురిఅయిన 12 ఏకరాల ప్రభుత్వ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నామని, ఇట్టి స్థలాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు ఈ స్థలాన్ని ప్రజల ఉపయోగార్థం వినియోగిస్తున్నట్లు రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం బల్దియా మేయర్ గద్వాల విజయలక్ష్మి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,షేక్‌పేట్ మండల తహసిల్దార్ అనితారెడ్డి తదితర అధికారులతోకల్సి బంజారహిల్స్ ఏ.సి.బి. కార్యాలయం ఏదురుగానున్న మిగతా 2లో

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి** :ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామన్నారు. రానున్న రోజుల్లో నిజాంపేట్ కార్పొరేషన్ లోని అన్ని బస్తీలలో వంద శాతం అభివృద్ధి పనులు పూర్తిచేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్ ను అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా అన్ని కాలనీల మధ్య ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తూ సమీప కాలనీవాసులు వ్యాయామం చేసుకునే విధంగా, పిల్లలకు ఆటవిడుపుగా అందరికీ ఉపయోగపడేలా ఈ పార్కును అభివృద్ధి పరుస్తామన్నారు. అనంతరం బాలాజీ హిల్స్, కేటీఆర్ కాలనీ, వినాయక నగర్, గాయత్రి గార్డెన్స్, తిరుమల నగర్, బాలాజీ మెడోస్, అఖిల్య బోర్డు కాలనీ వాసులు, రాజీవ్ గాంధీ నగర్ బెరాకా పాస్టర్ అసోసియేషన్ సభ్యులు, ఆయా కాలనీలలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులు, సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, మేనేజర్ పవన్, మున్సిపల్ డిఈలు యూనిస్, వసంత, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్ర మోహన్, ఏఈ ప్రవీణ్, విద్యుత్ ఏఈ రాజు, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ లు రవి కిరణ్, గాజుల సుజాత, రాఘవేంద్రరావు, రజిత రవికాంత్, కొలను మీనా సునీల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సమీప కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చలో బస్ భవన్ సక్సెస్

**మొదటి పేజీ తరువాయి :** ప్రధాన కార్యదర్శి ఆర్.డి చంద్రశేఖర్ మాట్లాడుతు కాంగ్రేస్ ప్రభుత్వం గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన ఒక్కొక్క సమస్య పరిష్కరిస్తూ వస్తుందన్నారు..మిగిలిన సమస్యలు కూడ పరిష్కారం చేస్తామని హామి ఇస్తున్నారు. సమ్మె చేయకుండ చర్చల ద్వార పరిష్కరించుకోవాలని ప్రకటించారు. ఆర్టీసీ యాజమాన్యం కార్మికులను వేధించడం మానుకోవాలని లేని యెడల పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇక ముందు అదికారులు కార్మికులను వేదిస్తే ఐఎన్టీయుసి చూస్తు ఉండదని కార్మకులకు అండగా ఉంటుందని ఐఎన్టీయుసి కార్మికులకు బరోసా ఇచ్చారు. ఆర్టీసీ స్టాఫ్ మరియు వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి మాట్లాడుతు ఆర్టీసీలో వెంటనే రికట్ మెంట్ చేపట్టాలి, కార్మకుల పై పెంచుతున్న పనిభారాలు తగ్గించి కార్మికులపై వేదింపులు కక్షసాదింపుల పై యాజమాన్యం స్వస్తి పలకాలన్నారు.కనీస సౌకర్యాలు కల్పించాలి,డిపోలలో మరియు చేంచ్ ఒవర్ పాయింట్లలో త్రాగు నీటీ సౌకర్యం, రెస్ట్ రూంలను ఏసి రూంలుగా మార్చాలి,రెస్ట్ రూంలను క్లీన్ గా మరియు వాష్ రూంల శుభ్రంగా, ప్యాన్స్, బెడ్స్ , మంచి నీటి సౌకర్యం కల్పించాలి. రెస్ట్ రూం సౌకర్యం లేని చోట నైట్ అవుట్ పెట్టరాదన్నారు. ఎం.వి.యాక్ట్ ను అతిక్రమించిన డ్యూటీలను తగ్గించాలి.హైదరాబాద్ మహానగరంలో సిగ్నల్స్ విపరీతమైన ట్రాఫిక్ లో 14 గంటల నుండి 16 గంటల డ్యూటీల షెడ్యూల్ చేయడం అసాధ్యం చేసినచో అనారోగ్య పాలౌతున్నారు. జిల్లాలలో 16 గంటలు డ్యూటీలు చేయిస్తూ షెడ్యూల్ ఓటిలో కోత,అసలు మహిల కండక్టర్లు అత్యవసర పరిస్థతిలో నైన చేయడాని 8 గంటల డ్యూటీలు ఉన్నఉన్నయా,? అని ప్రశ్నించారూ.అక్రమ సస్పెన్షన్లు రన్నింగ్ బస్సు వెనక డోర్ నుండి దిగి పడిపోయిన కేసులో డ్రైవర్ కఅడక్టర్ ను సస్పెండ్ చేయడం, ట్రావెలింగ్ కేసులో సస్పెండ్ చేయడం,ప్రయాణికుడు ఆమ్టింగ్ చేసుకుంటే సంబంధం లేని హోటల్ వద్ద బస్సు ఆపినవని,వీక్లీ ఆఫ్ లోట్రైయినింగ్ రాలే అక్రమ ట్రాన్స్ ఫర్స్ ను,అక్రమ పన్మిౕంట్లను ఆపాలన్నారూ. డ్యూటీకిప ంపనివారికి హాజర్ ఇవ్వకుండ లీవు లేదా గైర్ హాజర్ వేయడం జరుగుతుంది.డిపో నుండి అవుట్ గోయింగ్ అయి బస్సు స్టాండ్ లో ప్లాట్ ఫామ్ పైన వేసిన తర్వాత ఎస్ఎం ఎస్సార్ వ్రాసి రిటర్న్ డిపోకు పంపిన వారికి కూడ లీవు లేదా అబ్సెంట్ వేస్తున్నారు. మేడారం జాతర స్పెషల్ పోయినప్పుడు చాల మంది కండక్టర్స్ కు స్పేర్ వేస్తారు.రిపోర్టు చేసిన వారిక హాజరా ఇవ్వాలి.రిపోర్ట్ చేసిన వారికి చార్జి షీటు ఇచ్చి ఇంకఅమెంట్ కట్ చేసారు. మహిలా లక్ష్మి టిక్కెట్స్ వలన ఎక్కువ టిక్కెట్లు ఇష్యూ చేయడం వలన చార్జింగ్ అయిపోయి టిమ్స్ మార్చ వలసి వస్తుంది.నాన్యమైన టిమ్ రోల్స్ సప్లై చేయాలి, టిమ్స్ బటన్ స్టకఫ్ కావడం,జంప్ కావడం వలన కండక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు.ఆకాలం చెల్లిన అన్ని టిమ్స్ అప్ గ్రేడ్ చేయాలన్నారూ.బస్సుల కండీషన్ మెరుగుపర్చాలి, ట్విట్టర్ లో వచ్చిన ప్రతి పిర్యాదు పైన చర్యలు చేపట్టు రాదు, మెకానిక్ లకు శ్రామికులను అలాట్ చేయాలి.స్పేర్ పార్ట్స్ ఉదయం ఇవ్వకుండ డ్యూటి అయిపోయే ముదు ఇచ్చి డ్యూటీ అవర్స్ అయిపోయిన తర్వాత బలవంతంగా డ్యూటి చేయించే విధానం మారాలి డిపోలలో ఈ విధంగా వేధింపులు జరగడం వలన కార్మికులు ఆత్మాభిమానం చంపుకుని,ఆత్మగౌరం లేకుండా భయబ్రాంతులతో నిర్బందంలో బందీలుగా తీవ్ర వత్తిడికి లోనై విధినిర్వాహనలోనే హర్ట్ ఎటాక్ తో మరణాలుసంభవిస్తున్నాయన్నారు.కేంద్రం పైన వత్తిడి చేయాలి,ఆర్టీసీ హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. జి.అబ్రహాం అద్యక్షతన జరిగింది. సమావేశంలో ఎస్.సాయిరెడ్డి అడిషినల్ జనరల్ సెక్రటరీ,బి. యాదయ్య యం.వి.ఎన్. రావు,ఎస్.యం.రెడ్డి బి.జక్రయ్య ,చాయదేవి, శకుంతల, తో పాటు వందలాది మంది పాల్గన్నారూ.

## సన్న బియ్యం పంపిణీ పథకం కాదు... పేదవాడికి వరం: టీపీసీసీ నేత నరికెలా నరేష్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని మెచ్చుకుంటూ టీపీసీసీ నాయకులు ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సోమాజిగూడలోని బీఎస్ మక్తా ప్రాంతంలో నివాసముండే లబ్ధిదారుని ఇంటికి వెళ్లి, ఆయనతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు నారికెలా నరేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హరిధర్, ఖైరతాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ నాయక్, సోమాజిగూడ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరికెలా నరేష్ మాట్లాడుతూ, సన్న బియ్యం పంపిణీ పథకం పథకం కాదు, పేదోడికి ఇది నిజమైన వరం. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని వేలాది మంది పేదవారి జీవితాల్లో వెలుగులు నిండుకున్నాయని, అని అన్నారు. ప్రజలతో కలిసిమెలిసి ఉండాలనే ఉద్దేశంతో సహపంక్తి భోజనం చేసినట్లు తెలిపారు.పేదల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అని నాయకులు పేర్కొన్నారు. ఇటువంటి పథకాల అమలులో పారదర్శకత పాటించాలి, మరింత మందికి ఇది లభించేలా చూడాలని కోరారు.

## మే 10 నుండి స్కై వాచ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉజ్వల భవిష్యత్ వున్న అంతరీక్ష శాస్త్రం పై విద్యార్థుల్లో అమితమైన ఆసక్తి ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల్లో అంతరిక్ష పరిజ్ఞానం పెంపొందేలా,వారి భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధనల్లో ఆసక్తిని పెంచేలా విద్యార్థులకు స్పేస్ సైన్స్ సమ్మర్ క్యాంపు ను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకుడు కొక్కొండ పృథ్వీ పతి రావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్ట్రానమీ అంశాలతో పాటు స్పేస్ ఫోటోగ్రఫీ పై కాంపిటేషన్లు, వర్చువల్ రియాలిటీ అంశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించడం నుండి,నైపుణ్యం పెంపొందించే విధంగా ఏడు రోజుల పాటు పలువురు సైంటిస్టు, ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు, ఈ క్యాంపు పట్ల ఆసక్తి గల ఐదవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకు విద్యార్థులు ముందుగా 9700063637 నెంబర్ ను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని ఆయన తెలిపారు.




## బంజారాహిల్స్‌లో స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ స్థలాన్ని
# ప్రజల అవసరాలకు వినియోగిస్తాం



**మొదటి పేజీ తరువాయి :**సర్వే నెం. 102/లలో గల 12 ఏకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కబ్జాకి గురికావడంతో జిల్లా కలెక్టర్,ఆర్డీవో,తహసిల్దార్ తదితర అధికారుల రికార్డుల ఆధారంగా రెవెన్యూ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని రాష్ట్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ధరణి తర్వాత భూ భారతి చట్టం తీసుకురావడంవల్ల ,రాష్ట్రంలో ఏక్కడైన ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురిఅయితే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఆర్డీవో పి. సాయిరాం, తహసిల్దార్ అనితారెడ్డి, బల్దియా అధికారులు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



**మొదటి పేజీ తరువాయి :**సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, కార్పొరేటర్లు మహాలక్ష్మి, విజయారెడ్డి, సీనియర్ నాయకులు రామన్ గౌడ్, అధికారులతో కలసి మంత్రి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ .. ఈనెల 1వ తేదీ నుంచి 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని తెలిపారు. సన్న బియ్యం కార్యక్రమంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ బియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం అన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కనీసం మార్పులు కూడా చేయలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్ గా ఎమ్మార్వో ఆఫీస్ ల నుండి వచ్చిన అప్లికేషన్ ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. బయట రూ.60 లకు కేజీ బియ్యం ఉన్నాయన్నారు. పేదలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడనుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కి గ్యాస్, సన్న వడ్లకు 500 బోనస్, 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం అన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తాం అన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం అన్నారు. సన్న బియ్యం లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని పరామర్శించిన ఎమ్మెల్యే



దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఇటీవల కాలుకు గాయమై చికిత్స పొందుతూన్నారు. ఈ విషయం తెలుసుకున్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ లు శనివారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పరామర్శించారు. ఈ సందర్భంగా వారి రోజువారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజల మధ్యలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ సినిమా వేదిక ఆవిర్భావం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సినీ పరిశ్రమలో ఆంధ్ర వారి పెత్తనాన్ని వ్యతిరేకిస్తున్నామని, తెలంగాణ బిడ్డలకు సినీ పరిశ్రమలో అవకాశాలు రావాలంటే తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఏర్పాటు చేయాలని తెలంగాణ సినిమా వేదిక నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ సినిమా వేదిక (టి సి వి) ఆవిర్భావ వేడుకను మీడియా సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారులు తుమ్మల ప్రవుల్ రామ్ రెడ్డి, కన్వీనర్ లారా రాజు, కో కన్వీనర్ మోహన్ బైరాగి మాట్లాడారు. 100 ఎకరాల్లో తెలంగాణ ఫిలిం సిటీ అని ఏర్పాటు చేయాలని కోరారు.గద్దర్ అవార్డులను తెలంగాణ వారికే ఇవ్వాలని లేకుంటే అడ్డుకుంటామన్నారు. ఫిలిం ఛాంబర్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సినిమా పాలసీని ప్రభుత్వం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ భాష, యాస, సంస్కృఎతిని వెక్కిరించిన వారి పెత్తనాన్ని తెలంగాణలో అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్ర వారి పెత్తనం కారణంగా తెలంగాణ బిడ్డల సినిమాలకు దియేటర్లు దొరకక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన వంజరి ప్రవీణ్



కాప్రా, మేజర్ న్యూస్:మీర్పేట హౌసింగ్ బోర్డ్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం నిజాంబాద్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృఎతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను వారి నివాసంలో మర్యాదపూర్వకగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత వంజరి ప్రవీణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆలకుంట్ల సరస్వతి హారి,గోపూ సదానందం, పెద్దాపురం కుమారస్వామి, విజేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### పదవతరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన అమరావతి విద్యాసంస్థలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మొన్న విడుదలయిన పదవ తరగతి ఫలితాల్లో అమరావతి విద్యాసంస్థల విదార్యర్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. వారిలో తేజస్విని 579, సునాయా ఫాతిమా 570, గణేష్ 569, ఏ. మణికంఠ 558, బి. విశాంత్ 556, మార్కులను సాధించారు. వీరిని ముషీరాబాద్ మండల్ ఉప విద్యాశాఖ అధికారి శ్రవణ్ కుమార విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇచ్చి అభినందించారు. అలాగే అమరావతి విద్యాసంస్థల నిర్వాహకులను, ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక సన్మానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సన్న బియ్యం పథ కాన్ని ప్రారం భిం చేందుకు హిమాయత్ నగర్ విచ్చేసిన బీసీశాఖ మంత్రి, హైద రాబాద్ జిల్లా ఇన్చార్జ్ పొన్నం ప్రభాకర్ గౌడ్ ను యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీష్ కుమార్ గంగపుత్ర మర్యాదపూర్వకంగా సన్మానించారు. డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 14 లో ఉన్న రేషన్ దుకాణం వద్ద మంత్రిని ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనీష్ కుమార్ మాట్లాడుతూ.. సన్న బియ్యంతో పేదలు కడుపునిండా అన్నం తినే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ పథకాన్ని పేద ప్రజలు ఉపయోగించుకొని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు మరింత చేరుతుంది అని వెల్లడించారు.

# శిలాఫలకం ధ్వంసం చేసిన కార్పొరేటర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి



## వనస్థలిపురం ఎసిపి, సిఐలకు బిఆర్ఎస్ నాయకుల వినతి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగత గురువారం మే డే రోజు ఎన్జీఓస్‌కాలనీ గ్రంథాలయం గ్రౌండ్‌లో 1.95 లక్షల రూపాయల నిధులతో నూతన లైబ్రరీ భవనానికి శంఖుస్థాపన చేసిన తరువాత బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ లచ్చిరెడ్డి, చంపాపేట్ కార్పోరేటర్ మధుసూదన్‌రెడ్డి, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వారి అనుచరులు రౌడీయిజం ప్రదర్శిస్తు, అభివృద్దికి అటంకం కలిగే విధంగా శంఖుస్థాపన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన సందర్భంగా సదరు సంఘ విద్రోహ శక్తులు ప్రజల ఆస్తిని ధ్వంసం చేసినందుకు గాను నాన్ బెయిలబుల్ యాక్ట్ కింద కేసు నమోదు అరెస్టు చేయాలని కోరుతు వనస్థలిపురం ఎ.సి.పి కాశిరెడ్డి, సిఐ శ్రీనివాస్‌రావులను బిఆర్ఎస్ పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం బా.రా.స పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రవి ముదిరాజ్, సీనియర్ నాయకులు మల్లేష్‌గౌడ్, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి మువ్వ సతీష్‌కుమార్‌చౌదరి, యువజన విభాగం అధ్యక్షులు మునగాల రాఘవేందర్‌రావు, ఉపాధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్‌కుమార్, దయాకర్ ముదిరాజ్, గంగం శివశంకర్, సుధాకర్ యాదవ్, శశిధర్‌రెడ్డి, ఆనంద్‌రాజ్, మధుసూదన్‌రెడ్డి, పోగుల రాంబాబు, ఎస్సీసెల్ గంగం రాజు, హర్షద్, జుబేర్, రషీద్, బోయపల్లి శ్రీకాంత్‌రెడ్డి, గడల శేఖర్, రాజు యాదవ్, భాస్కర్‌గౌడ్, సురేష్, రాంకోటి, శంకర్, కుంచాల రాంబాబు, పొరంద శ్రీకాంత్, ప్రకాష్‌గౌడ్, జమదగ్ని, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా

## – మగువల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలు – హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం గణేష్‌టెంపుల్ – రైతు బజార్ రహదారిలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాడీక్రాఫ్ట్ మేళా వినియోగదారులకు ఆకట్టుకుంటుంది. వస్త్ర ప్రియులకు నాణ్యమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువలను అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఉండే ఈ మేళా లో దేశంలోని పేరెన్నికగల ప్రాంతాల నుండి నేరుగా చేనేత కార్మికులు తాము తయారు చేసిన మన్నిక గల వస్త్రాలను అందిస్తున్నారని వారు తెలిపారు. మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు వినియోగదారులకు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. నాణ్యమైన చేనేత వస్త్రాలను ఆదరించి కార్మికులకు ఉపాధి కల్పించాలని వారు కోరారు.



# పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన కార్పొరేటర్ ధర్పల్లి




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఇష్టంతో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ధర్మపురి కాలనీలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మార్చ్ 1న నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. సైన్స్ విభాగంలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభను కొనియాడారు. విద్యార్థులు కష్టం తో కాకుండ ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆరోజు విద్యార్థులకు సూచించారు. ఆయన ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి, వారిని ప్రోత్సహించుటకై నగదు బహుమతిని, అనగా పాఠశాల మొదటి స్థానం లో నిలిచిన వారికి, వారి కాలేజీ, మొదటి సంవత్సరానికి అయ్యే ఫీజులో 50% మరియు రెండవ స్థానంలొ నిలిచిన వారికి 25% ఫీజు స్వయంగా చెల్లిస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం ఇటీవల విడుదల అయిన పదవ తరగతి ఫలితాల లో మొదటి స్థానంలొ నిల్చిన ఆర్ వాసు (562/600) మరియు రెండవ స్థానంలొ నిల్చిన సఫురా నాజ్ (540/600)లను, ప్రత్యేకంగా పాఠశాలను సందర్శించి వారిని అభినందించి ప్రత్యేక నజరానా అందించారు. ఇటువంటి నాయకులు ఉన్నంత కాలం విద్యార్థులకు మంచి ప్రోత్సాహం లభిస్తుందని, పాఠశాల డైరెక్టర్ ఏ. కామేశ్వర్ రావు , ప్రిన్సిపాల్ ఏ. నవీన్ కుమార్ లు కొనియాడారు, కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయ బృఎందం, నాయకులు ప్రవీణ్ రెడ్డి, జక్రియ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE CUM III ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT
AT: MALKAJGIRI
O.S.NO. 250 OF 2025

Between:
Smt. Madireddy Sunanda and others ... Plaintiffs
AND
The District Collector, Medchal-Malkajgiri District and others ...Defendants
To
ALL CONCERNED ...Defendant No.4

PUBLIC NOTICE

Please take notice that above name Plaintiffs have filed the above O.S. against the defendants for declaration the Plaintiff has Legal heirs and the same is posted on 09-05-2025 for your appearance, therefore whoever are hereby directed to appear before the Hon'ble Court on 09-05-2025 at 10:30 a.m. either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

(BY ORDER OF THE COURT)
M/s. K. Ravi Kanth
Advocates
# 42-819, Opp: HDFC Bank Main Road Moula-Ali, Hyderabad

# డివిజన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం కృషి

## కార్పొరేటర్ శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని లేక్ వ్యూ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనులపై కాలనీ వాసులతో అధికారులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అలానే వీధి దీపాల సమస్యను కూడా వెంటనే సరిచేయాలని , కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృా ఎద్ధి పనులపై అన్ని డిపార్ట్మెంట్ వారిని సమన్వయ పరచి, ప్రతి సమస్యను వివరించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలన్నారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృా ఎష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథ మ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలి యచేశారు.కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగా లలో అభివృాఎద్ధి పథంలో ముందుకు తీసుకు వెళు తు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని అన్నారు. అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఎస్ఎఫ్ఐ సంజీవరావు, ఎలక్ట్రికల్ సుధాకర్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి సూపర్వైజర్ నరేంద్ర , వాటర్ లైన్ మెన్ శ్రీకాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సినీ నటుడు విజయ్ దేవరకొండ క్షమాపణ చెప్పాలి

## నవోదయం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ పటేల్ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గిరి జనులను కించపరిచేలా మాట్లాడిన సినీ నటుడు విజయ్ దేవరకొండ వెంటనే క్షమాపణ చెప్పాలని నవోదయం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ శంకర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. హీరో సూర్య నటించిన 'రెట్రో' సినిమా ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన సినీ నటుడు విజయ్ దేవరకొండ గిరిజనుల గురించి వెటకారంగా మాట్లాడారు అన్నారు. 500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా, మినిమమ్ కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారని వ్యాఖ్యానించడం ఎంత వరకు సమంజసమన్నారు. మా జాతి బిడ్డలను పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చి, గిరిజనుల మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యానించడం పట్ల నవోదయం పార్టీ ,తెలంగాణ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సినిమాల్లో హీరో కావచ్చు కానీ ఆయన రియల్ హీరో కాదన్నారు. విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది : ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కులగణన పై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక ఘట్టం అని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. మోదీ ప్రభుత్వ చారిత్రాత్మక కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణలో భాగంగా కులగణన నిర్ణయం సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న ప్రత్యేకించి బీసీలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృాఎద్ధి, దేశ సామాజిక బలాన్ని బలోపేతం చేసే దిశగా గొప్ప ముందడుగు అని అన్నారు.. చరిత్రలో చివరిసారిగా కులగణన 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించింది అని అన్నారు. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనాల గణన తప్ప, ఇతర కులాలపై అధికారిక గణన జరగలేదన్నారు. వాస్తవిక డేటా లేకపోవడం వల్ల అనేక దశాబ్దాలుగా ఓ బి సి లు సహా అనేక వర్గాలకు సరైన విధానాలు రూపొందించడంలో అంతరాయం ఏర్పడిందన్నారు. 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనం అన్నారు. కుల గణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడ అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరచుగా కుల గణనను రాజకీయ నినాదంగా వాడింది.. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి కుల గణన చేపట్టడంలో విఫలమైందన్నారు. 2010లో యూపీఏ హయాంలో కేవలం సర్వే మాత్రమే నిర్వహించి, సేకరించిన డేటాను పూర్తిగా విడుదల చేయలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ దృాఎష్టికోణం స్పష్టంగా ఉంది వాస్తవిక డేటా ఆధారంగా సంక్షేమ పథకాలు , సామాజిక న్యాయం కుల గణన ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అవసరమైన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం, వనరుల పంపిణీ కాంగ్రెస్ పార్టీ చేసినట్టు అయోమయం, విభజన కలిగించే ప్రయత్నాలు బీజేపీ ప్రభుత్వం చేయదు అన్నారు. ఐక్యత, పారదర్శకత, అందరికీ అభివృాఎద్ధే మా లక్ష్యం... ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్ అమలు చేసి, సామాజిక సమరసతను కాపాడిన ఘనత మోదీ ప్రభుత్వదే అని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనది అన్నారు. ఇది వెనుకబడిన వర్గాలను శక్తివంతం చేస్తుంది, దేశ సామాజిక, ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వార్థం, నిర్లక్ష్యాన్ని ప్రజలకు బహిర్గతం చేస్తుంది... అన్ని రాజకీయ పార్టీలూ దేశ నిర్మాణ దృాక్పథంతో ఈ నిర్ణయానికి మద్దతివ్వాలని కోరారు.

# అశోక్ నగర్‌లో కొనసాగుతున్న సుందరీకరణ పనులు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని అశోక్ నగర్ సర్కిల్ లో ఇంజినీరింగ్ విభాగం చేపట్టిన చౌరస్తా సుందరీకరణ పనులను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ గారుఅధికారులతో కలిసి పరిశీలించారు. విభిన్న రంగులతో కళాకృాఎతులు చిత్రీకరించి డివిజన్ లోని చౌరస్తా లను సుదరికరించే పనులు జరుగుతున్నాయి. అధికారులు ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్.వినయ్ కుమార్ , అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్,బీజేపీ నేతలు శ్రీకాంత్, సురేష్ రాజు,నీరజ్,తదితరులు పాల్గొన్నారు.

# ఓ బాటసారి చెప్పిన ప్రేమ కవిత్వం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : డాక్టర్ జెల్ది విద్యధర్ నూతన కవిత్వం. .ముసాఫిర్...బాటసారి!128 పే జీ ల్లో 58కవితలు ఉన్నాయి.అంతరంగంలో ప్రేమ ఉంటుంది.స్త్రీ ముందు ఆస్తిత్వాన్ని వదిలేసే ఆమెను ఆహ్వానించడం సున్నితత్వం ప్రదర్శిస్తాం.పనికి ఆహారాన్ని కోరేవాడు ఎదురుగా నిల్చుంటే రేపు రమ్మని విసుక్కోంటాం ! మరి ప్రేమను కురిపించెందుకు ఊహే సుందరే ఎదురైతే కవితలో రాసిన్నట్లుగా ఆహ్వానిస్తామా? ఆలోచిస్తామా?! ఏదో 2 శాతమైన ప్రేమను చూపాములెమ్మని ప్రేమగీతం అందుకుందామా?! అంత రంగం లో ఇంత ప్రేమ ఎ ఎందుకు ? అనె ప్రశ్న ఉదయిస్తుంది.లోకం తీరుకు భిన్నంగా ఈ కవిత్వం ఉందని అభినందిద్దామ్! నీ ఇష్టమైన ఆకృాఎతి కోసం సహజ రూపం పొందిన శిలను( పేజీ 22)/అసలైన జ యమంటే దాని అర్ధం తెలుసుకోవడమే అన్నట్లు( పేజీ 37)/కృాఎష్ణవేణీ తీరాన్ని చూసి..ప్రగతిశీల కలలలో దీన జన ప్రభంజన అలలలో( పాజీ56)/గాథ నిద్రలోన మనోముద్రాబేసే ముద్ద భంతి వదనం నీ మోమే (72)/ మాటల మల్లెలు కూర్చిన చెంతాడు జార్చి ప్రాణం నిలబెట్టు!...ఇలా భావ కవిత్వాన్ని..ప్రేమ కవిత్వాన్ని అందంగా రాసాడు కవి జెల్ది విద్యాధర్ రావు!

# సుల్తాన్ బజార్ ఇన్‌స్పెక్టర్‌గా కె.నరసింహా



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా కె. నరసింహా బాధ్యతలు చేపట్టారు. గతంలో అబిడ్స్ స్టేషన్ డిఐగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సుల్తాన్ బజార్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా విధులు చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ .. స్టేషన్ పరిధిలో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తాన న్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ చట్ట పరిధిలో పనిచేస్తానన్నారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తోటి సిబ్బందితో కలిసి ముందుకెళ్తానని స్పష్టం చేశారు.

# తెలుగు కావాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఇంటర్ లో ద్వితీయ భాషాగా కూడా తెలుగు ఎంపిక లేకుం డా చేసిన బోర్డ్ జీవోను రద్దు చేయాలని పలువురు మేధావులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రొఫెసర్ హరగోపాల్ ఎమ్మెల్సీ గోరటి వెంకన్నా నరహరి నందిని సిద్దా రెడ్డి నాళ్ళేశ్వరం శంకరం కవి మాజీ ఎడిటర్ జ్యోతి! యాకూబ్ ప్రసంగించారు.ఈ చర్చా కార్య క్రమం బాగ్ లింగం పల్లి ఎస్ వీ కే లో జరిగింది.

# రెండో రాజధాని...!



హైదరాబాద్ ను దేశానికి రెండో రాజధాని చేయాలని కోరుతూ ఎస్వీకే లో ప్రజా సంఘాలు మేధావులతో చర్చ జరిగింది.ఈ కార్యక్రమం ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ నిర్వహించాడు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# ఘనంగా ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం

● విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై నిరంతర పోరు ● టి సత్య ప్రసాద్, సల్మాన్ బిగ్, మేడ్చల్ జిల్లా ఎఐవైఎఫ్ అధ్యక్ష -కార్యదర్శి




కాప్రా, మేజర్ న్యూస్: విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై నిరంతరం పోరాడాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) నాయకులు టి. సత్య ప్రసాద్ పిలువు నిచ్చారు. ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం ఈసీఐఎల్ లో ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది అన్నారు. దేశ స్వాతంత్ర్యానంతరం నల్లదొరల దోపిడీని అడ్డుకునేందుకు 1959 మే 3వ తేదీన ఎఐవైఎఫ్ ఆవిర్భవించిందన్నారు. పొత్తిళ్ళలోనే ఎన్నో ఉద్యమ ఆటుపోట్లను ఎదుర్కొని యువజన హక్కుల సాధనకు సామాజికాభివృద్ధికి పాటుపడుతూ యువజ నోద్యమాల వేదికగా ముందుకు సాగిపోతుంద న్నారు. పనిహక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దుచేయాలని, అవినీతికి వ్యతిరేకంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్టును రూపొందించి, అమలు చేయాలని ఏఐవైఎఫ్ పోరాటం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, నాయకులు సాయి, స్వప్న, హారిక, ఫరా ఫాతిమా, మధు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఈ సతీష్ కుమార్ , మహేష్ బాబు, ఎండి హాజిమ్, సోయల్, తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయి : రవి కుమార్ యాదవ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోనీ జాతీయ రహదారి కళామందిర్ బస్ స్టాప్ లో వీరూ యాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ ప్రధాన రహదారి పైన పోయే బాటసారులకు వేసవి కాలంలో చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ బిజెపి నాయకులు, బీసీ మోర్చా నాయకులు, ఏసి మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.




# మల్కాజిగిరిలో దోమల నివారణకు కోల్డ్ ఫాగింగ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరిలో దోమల నివారణకు శుక్రవారం రాత్ర కోల్డ్ ఫాగింగ్ చేపట్టారు. జిహెచ్ఎంసి ఉన్నతాధి కారులు కోల్డ్ ఫాగింగ్ అనే నూతన పద్ధతిన చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మల్కాజిగిరి డివి జన్ కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు.'ఇవన్ వీయు' అనే సంస్థ రూపొందించిన ఈ ప్రక్రియ లో కెమికల్ ద్వారా పొగ రాకుండా దోమలను నియంత్రించవచ్చునని అధికారులు తెలిపా రు. ఈ వారంలో మల్కాజిగిరిలోని పలు ప్రదే శాలలో కార్పొరేటర్ శ్రవణ్ సూచన మేరకు పలు అధ్యయనాలను నిర్వహించి కమిషనర్ కు నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ అధ్యయ నంలో ఫలితాలు ఆశాజనకంగా ఉంటే పూర్తి స్థాయిలో నగరంలో ఈ సేవలను అందుబా టులోకి తెస్తామని తెలిపారు. ఈ మందు డబ్ల్యు హెచ్ ఓ నిబంధనలకు మేరకు రూపొందించబడినదన్నారు. ఈ కార్యక్రమం లో చీఫ్ జోనల్ ఎంతమాలజిస్ట్ దుర్గాప్రసాద్, ఏ.ఈ వనజ, నజీర్, జోగు వెంకటేష్, దుర్గ ప్రసాద్, మురళి గౌడ్, శివ, శేఖర్, స్పైడర్ శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గ్రీన్ ట్రెండ్స్ యూనిసెక్స్ హెయిర్ అండ్ స్టైల్ సెలూన్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్న్యూస్: ప్రముఖ నటి హిమజ మణికొండలో గ్రీన్ ట్రెండ్స్ యూనిసెక్స్ హెయిర్ అండ్ స్టైల్ సెలూన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ట్రెండ్స్ ఫ్రాంఛైజీ ఓనర్స్ యమున, విజయ్తో పాటు ఏపీ, తెలంగాణ గ్రీన్ ట్రెండ్స్ బిజినెస్ డెవలప్ మెంట్ మేనేజర్ హరికృష్ణ పాల్గొన్నారు. గ్రీన్ ట్రెండ్స్ బ్రాండ్ వ్యాల్యూ, క్వాలిటీ మేకోవర్ను మణికొండ వాసులకు ఈ ఫ్రాంఛైజీ అందించబోతోంది. అత్యాధునిక టెక్నాలజీతో హెయిర్ అండ్ స్టైలింగ్ ఇక్కడ అందుబాటులో ఉండనుంది. మణికొండలో గ్రీన్ ట్రెండ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రీన్ ట్రెండ్స్ బిజినెస్ డెవలప్ మెంట్ మేనేజర్ హరికృష్ణ మాట్లాడుతూ – దేశవ్యాప్తంగా గ్రీన్ ట్రెండ్స్ ఫ్రాంఛైజీలు బాగా రన్ అవుతున్నాయి. తెలంగాణ, ఏపీలో దాదాపు వంద వరకు మా ఫ్రాంఛైజీలు అందుబాటులో ఉన్నాయి. గ్రీన్ ట్రెంట్స్ను సెలెక్ట్ చేసుకోవడం ద్వారా యమున, విజయ్లు ప్రారంభంలోనే విజయం సాధించినట్లు. హిమజది లక్కీ హ్యాండ్. ఆమె చేతుల మీదుగా మణికొండ ఫ్రాంఛైజీ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. మణికొండ గ్రీన్ ట్రెండ్స్ ఫ్రాంఛైజీ ఓనర్ యమున మాట్లాడుతూ – మా గ్రీన్ ట్రెండ్స్ బ్రాంచ్ను మణికొండలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. మా ఫ్రాంఛైజీ ప్రారంభోత్సవానికి అతిథిగా వచ్చిన హిమజకు థ్యాంక్స్. మేము ఎన్నో కంపెనీస్ చూశాము. కానీ గ్రీన్ ట్రెండ్స్ మాకు బాగా నచ్చింది. వారు ఎంతో సపోర్ట్ ఇస్తున్నారు. ప్రతి విషయంలోనూ అందుబాటులో ఉన్నారు. మా గ్రీన్ ట్రెండ్స్కు వచ్చేవారికి



కంప్లీట్ మేకోవర్ హై క్వాలిటీతో ఇస్తామని ప్రామిస్ చేస్తున్నాం. అన్నారు. మణికొండ గ్రీన్ ట్రెండ్స్ ఫ్రాంఛైజీ ఓనర్ విజయ్ మాట్లాడుతూ – ఈ రోజు మా ఫ్రాంఛైజీ ప్రారంభోత్సవానికి అతిథిగా వచ్చిన హిమజ గారికి కృతజ్ఞతలు. ఆమెది మంచి హ్యాండ్. గ్రీన్ ట్రెండ్స్ ఎంత ప్రసిద్ధి చెందిందో మీకు తెలుసు. ఇక్కడ మణికొండ వాసులకు మా ఫ్రాంఛైజీ ద్వారా గ్రీన్ ట్రెండ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. గ్రీన్ ట్రెండ్స్ సంస్థ మాకు ఎంతో సహకారం అందిస్తున్నారు. ప్రతి విషయంలో సపోర్ట్ చేస్తున్నారు. వారికి థ్యాంక్స్ చెబుతున్నాం. మా గ్రీన్ ట్రెండ్స్కు వచ్చిన వారు అందంగా ముస్తాబై, చాలా సంతోషంగా తిరిగి వెళ్తారు అన్నారు.

# మధురంగా సినీ గీతాలు




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మెలోడీ రొమాంటిక్ సింగర్ ఇందిర ఆర్ట్స ఫౌండేషన్ అధ్యక్షురాలు డా. ఎన్. ఇందిర కి 12 గంటల తెలుగు తమిళ్ హిందీ సుదీర్ఘ సినీ గాన లహరి లో ఇంటర్ నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డ్ – 2025 ను సంస్థ ఇంటర్ నేషనల్ చీఫ్ కో ఆర్డినేటర్ డా. బింగి నరేందర్ గౌడ్ అందజేసి మాట్లాడుతూ మహిళ స్వశక్తితో సాధనతో సంగీతం లో పట్టు సాధించి విజయం సాధించిన రికార్డు ను అందజేసి డా. ఎన్.ఇందిర గారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా విచ్చేసిన సిటీ సివిల్ కోర్ట్ సీనియర్ సూపరింటెండెంట్ డా. పీ.వీ.పీ. అంజనీ కుమారి మాట్లాడుతూ కృషి పట్టుదల, నిరంతర కృషి సాధనతో రికార్డు ను సొంత చేసుకున్న గాయని డా. ఎన్. ఇందిర గారిని అభినందిస్తూ మునుముందు మరెన్నో రికార్డులను సాధించాలని ఆకాంక్షించారు. గౌరవ అతిధిగా డా.రామకృష్ణ చంద్రమౌళి రికార్డ్ సాధించిన డా. ఎన్. ఇందిర గారికి రివార్డ్ అందజేస్తూ భవిష్యత్ లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందనలు తెలిపారు. ఆత్మీయ అతిధి సినీ నిర్మాత విజయ చిత్ర సినీ ఈ పత్రిక ఎడిటర్ మాట్లాడుతూ సంతోషం ఆనందం కలిగించే కార్యక్రమం గాన లహరి లో 12 గంటల రికార్డును గెలుచుకున్న ఇందిర విజయాన్ని పొగిడారు. ఈ కార్యక్రమంలో గాయకులు డా.ఆలూరి విల్సన్,బైరి శ్రీనివాస్, . శ్రీనివాస్,శ్రీనివాస్ నాయుడు, ప్రభాకర్, రవికిరణ్ పాల్గొన్నారు.

## జాన్సన్ గ్రామర్ స్కూల్, కుంట్లూర్ ఐసిఎస్ఈ పదోతరగతి బోర్డు పరీక్షలలో అద్భుత విజయాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని ప్రఖ్యాత విద్యాసంస్థలలో ఒకటైన జాన్సన్ గ్రామర్ స్కూల్, కుంట్లూర్ 20242025 విద్యా సంవత్సరానికి గాను ఐసిఎస్ఈ పదోతరగతి బోర్డు పరీక్షలలో మరోసారి తన విద్యా ప్రతిభను రుజువు చేసుకుంది ఈ పరీక్షలకు హాజరైన 277 మంది విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించి 100 శాతం విజయన్ని నమోదు చేశారు. వారిలో 79 మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించగా, 26 మంది విద్యార్థులు 95 శాతం కంటే ఎక్కువ మార్కులు పొందారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో మాస్టర్ పరక్షర అక్షజ్ 98.6 శాతం మాస్టర్ భువనగిరి నిహాల్ కృష్ణ తేజ్ 98.2 శాతం మాస్టర్ నిహార్ కుందూరు 98 శాతం మాస్టర్ శ్రేయాస్ మాటం 97.6 శాతం మాస్టర్ శ్రీయాంష్ రెడ్డి నారాయణ్ 97.2 శాతం తో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు ఈ సందర్భంగా జాన్సన్ గ్రామర్ స్కూల్, కుంట్లూర్ చైర్మన్ డాక్టర్ మల్లికార్జున్ రావు ఈ ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మా విద్యార్థుల కృషిని, మా ఉపాధ్యాయుల అంకితభావాన్ని, తల్లిదండ్రుల నిరంతర మద్దతును ప్రతిబింబిస్తోంది. మా పదోతరగతి విద్యార్థుల ఈ ప్రతిభ మేము ఎంతో గర్వపడుతున్నాం, అని ఆయన పేర్కొన్నారు.

## బేగంపేట మెట్రో స్టేషన్ సమీపంలో అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బేగంపేట మెట్రో స్టేషన్ సమీపంలో అపస్మారక స్థితిలో ఉన్న 50 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, పిసి మనోజ్ కుమార్ తో పాటు పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పంజాగుట్ట పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ జె. ప్రతాప్ సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో పిల్లర్ నంబర్ 1403 సమీపంలో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి గురించి డయల్ 100 ద్వారా కాల్ అందుకున్నాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న వారు జీన్స్ మరియు నీలిరంగు టీ-షర్టు ధరించిన ఒక వ్యక్తిని అపస్మారక స్థితిలో ఉన్నట్లు గుర్తించారు మరియు వెంటనే 108 అంబులెన్స్ సేవల ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రయత్నాలు చేసినప్పటికీ, ఆ వ్యక్తి ఏప్రిల్ 30న మధ్యాహ్నం చికిత్స పొందుతూ మరణించాడు . పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి గురించిన ఏదైనా సమాచారం ఎవరికైనా తెలిస్తే తమకు వివరాలను అందజేయాలని దర్యాప్తు అధికారి ప్రజలకు విగ్నప్తి చేశారు.

# 'మైనంపల్లి' చొరవతో..పవర్ బోర్ మరమ్మతు:వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద పాడై పోయిన పవర్ బోర్ కు శనివారం మరమ్మతు పనులను పూర్తి చేశారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఈ పనులను కాంగ్రెస్ నాయకులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంద భాస్కర్ లు మాట్లాడుతూ...భరత్ నగర్ లో గత కొద్ది నెలల క్రితం పవర్ బోరు పాడై పో యింది. ఈ సమస్యను ఎవ్వరూ పరిష్కరిం చక పోవడంతో స్థానికులు అందరూ వెళ్లి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిశామన్నారు. అసలే మురికి వాడ , పేద మధ్య తరగతి ప్రజలు అధికంగా ఉండే బస్తి భరత్ నగర్. ఎండాకా లం కావడంతో స్థానికుల వినతి మేరకు మైనంపల్లి వెంటనే స్పందించి జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో మాట్లాడటంతో ఈ రోజు పవర్ బోరు మరమ్మతులు ప్రారంభించారని సంతోషం వెలిబుచ్చారు. పాడై పోయిన పవర్ బోరును వినియోగంలోకి తీసుకుని రావడంతో కాలనీ వాసులు అందరం మైనం పల్లి హన్మంతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలువు తున్నామని చెప్పారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంక న్న,చందు, సలీం, మల్లేష్, చరణ్, ప్రేమ్, కాల నీ వాసులు నాగేశ్వరరావు, లక్ష్మణ్, నాగరాణి ,కమల, కాంతమ్మ, విజయలక్ష్మి, పుష్ప, పావ ని తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలో ప్రభజంను సృష్టించిన గుడిమల్కాపూర్‌లోని న్యూజెన్ హైస్కూల్ విద్యార్థిని -విద్యార్థులు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ శివబాగ్‌లోని ప్రముఖ విద్యా సంస్థ అయిన న్యూజెన్ హైస్కూల్ విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో సరికొత్త ప్రభంజనాన్ని సృష్టించి,మరోసారి తమ సత్తాను చాటి చెప్పారు.ఈసారి జరిగిన పరీక్షలో న్యూజెన్ హైస్కూల్ విద్యార్థులు ఏకంగా 99.5 శాతం మేరకు ఉత్తీర్ణులై పాఠశాలకే ఎంతో వన్నెను తీసుకువచ్చారు. ఇక్కడి పాఠశాలనుంచి యోషిత్ అనే విద్యార్థి ఈ పరీక్షలో ఏకంగా 577/600 అత్యధికంగా మార్కులు సాధించి,స్కూల్ టాపర్‌గా నిలిచారు. బాలికల్లో విద్యార్థిని శివానీకూడ 573/600 మార్కులు సాధించి స్కూల్ రెండో టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాపూరి రవికుమార్,ప్రిన్సిపాల్ కాపూరి శ్వేతాలు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రతిసారి ఉత్తమ ఫలితాలను సాధిస్తుందని,ఈసారికూడ స్కూల్ టాపర్‌గా 577/600,573/600 నిలిచారని,99.5శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయి ఉత్తమ ఫలితాలను సాధించారని,ఈసారి జరిగిన పరీక్షలో తమ పాఠశాలనుంచి 77 మంది 500కుపైగా మార్కులు సాధించి, సరికొత్త రికార్డును సృష్టించి,తమ పాఠశాల పేరు,ప్రతిష్టలను నిలబెట్టినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన, విద్యార్థిని,విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రవికుమార్,ప్రిన్సిపాల్ శ్వేతాలు ప్రత్యేకంగా వారిని ఘనంగా సత్కరించి, మిఠాయి తినిపించి,అభినందనలు తెలియజేశారు. న్యూజెన్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించిన వారిలో యోషిత్ (577),శివాణి (573),సృజన (572),మిశిత (571),ఎన్. షర్మిల (570),భాను ప్రసాద్ (570),పి. మీనాక్షి (567), భువనశ్రీ(567),బిజయలక్ష్మి (566),అభినవ్ (565),సంకీర్తన (564),సాయి నిషాంత్ (561)సాధన (561),వరుణ్ (559),జీవన (558)లు నిలిచారని వారు తెలిపారు.

## మియాపూర్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, కృష్ణ సాయి ఎన్‌క్లేవ్, జనప్రియ వెస్ట్ సిటీ,ప్రశాంత్ నగర్, న్యూ ప్రశాంత్ నగర్ కాలనీలలో రూ.2 కోట్ల 28 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు బిటి రోడ్ల నిర్మాణం పనులకు కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్‌లో నటి అనన్య నాగళ్ల సందడి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరం లోని ఇనార్బిట్ మాల్లో వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ టాలీవుడ్ నటి అనన్య నాగళ్ల హాజరై, ఈవెంట్కు మరింత ఆకర్షణను జోడించారు.గోల్డ్ బార్ ఛాలెంజ్ అనేది బలం, నైపుణ్యాన్ని పరీక్షించే ఒక ఆట, ఇందులో పాల్గొనేవారు నిర్ణీత సమయంలో ఒక చేతితో లాక్ చేయబడిన బాక్స్ నుండి బంగారు బార్ను బయటకు తీయాలి.ఈ ఈవెంట్లో పాల్గొన్నవారు తమ నైపుణ్యాలను ప్రదర్శించి, ఉత్సాహంగా పోటీపడ్డారు. విజేతలకు నగదు బహుమతులు, ఆకర్షణీయమైన బహుమానాలు లేదా ఇతర ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. అనన్య నాగళ్ల మాట్లాడుతూ, ఈ గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ చాలా ఉత్తేజకరంగా ఉంది. పాల్గొనేవారి ఉత్సాహం, నైపుణ్యం చూసి ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపడమే కాక, వినోదాన్ని కూడా అందిస్తాయి, అని అన్నారు. ఇనార్బిట్ మాల్లో జరిగిన ఈ ఈవెంట్కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, ఉత్సవ వాతావరణంలో పాల్గొన్నారు. వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ హైదరాబాద్లో వినోదం, ఉత్సాహం నిండిన ఒక గొప్ప కార్యక్రమంగా నిలిచింది

# పాలాభిషేకం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కుల గణనతో మరో సంచలన చరిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోది చిత్ర పటానికి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో బీజేపీ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులతో కలిసి ★పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ★ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ పూస రాజు గారు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు.భారత దేశాన్ని ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్నదే ప్రధాన నరేంద్ర మోది వికసిత భారత్ యొక్క ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగా జన గణన తోపాటు కులగణన నిర్ణయం తీసుకోవడం అన్నారు పూస రాజు అనంతరం ఎ. వినయ్ కుమార్ గారు మాట్లాడుతూ, త్వరలో జరగనున్న జన గణన తో పాటు కుల గణన చేపట్టాలన్న నిర్ణయం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకున్న మరో చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. కాంగ్రెస్ మాదిరిగా కాకుండా పాలనలో మెరుగైన అభ్యున్నతి, ప్రజా శ్రేయస్సుకు పెద్ద పీట వేసిన మోది కి కేంద్ర ప్రభుత్వానికి,వెనకబడిన వర్గాల ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసారు. కార్యక్రమంలో ★బిజెపి సీనియర్ నాయకులు టి. గోపాల్,రత్న సాయి చంద్,శ్రీకాంత్, దామోదర్, రాజు,సత్తి రెడ్డి, వాణి శాస్త్రి,శ్రీనివాస్ యాదవ్,ప్రకాష్ యాదవ్, శివ కుమార్,శ్రీనివాస్, సాయి కుమార్,జ్ఞానేశ్వర్,నీరజ్, సంయుక్త రాణి, కృష్ణ వేణి మరియు పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య



కొంపల్లి, మేజర్న్యూస్ః పలు సమస్యల కారణంగా జీవితంపై విరక్తి చెంది భీంపల్లి వంశీకృష్ణ(26) అనే యువకుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం పేట్బషీరాబాద్ పీఎస్ పరిధిలోని అంగడిపేట్లో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వంశీకృష్ణ స్వస్థలం శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వచ్చి కరెంటు పనులు చేస్తూ అంగడిపేట్లో నివాసముంటున్నాడని, మృతుడు గత ఏడాది క్రితం ఓ కేసులో జైలుకు వెళ్లి రావడం జరిగిందని, దీంతో పాటు పలు ఇతర కారణాల వల్ల మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం ఇంట్లోని దూలానికి ఎరుపు రంగా చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సమ్మెకు సిద్ధం : ఆర్టీసీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ వన్ డిపో కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమ్మెకు సిద్ధమంటూ నినాదాలతో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా జేఏసి చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం మేనేజ్మెంట్కు ప్రభుత్వానికి ఎన్నిసార్లు మెమోరాండం ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదన్న ఉద్దేశంతోనే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ప్రకటించడం జరిగింది. అందులో భాగంగానే డిపో డిపో తిరుగుతూ కార్మికులని ఏకం చేస్తూ కార్మికుల సమస్యలపై పోరాటం తప్పదు అనేటువంటి నినాదాలతో సాగడం జరుగుతుంది కార్మికుల సమస్యలు మేనేజ్మెంట్ గాని అటు ప్రభుత్వంగానే స్పందించడం పోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రతి డిపోలో వందలాదిగా కార్మికులు సమ్మెకు సిద్ధమని యూనియన్ లకు అతీతంగా ముందుకు వస్తున్నారని వెంకన్నగారు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారని అన్నారు జేఏసీ కో కన్వీనర్ సుద్దాల సురేష్ మాట్లాడుతూ కార్మికులకు పని భారం పెరిగిందని,ఆర్టీసీలో 16,500 మంది రిటర్మెంట్ అయినప్పటికీ కొత్త రికట్మెంట్ లేక కార్మికులపై పని భారం పెంచుతూ విపరీతమైన కిలోమీటర్లు పెంచుతు, అధికారుల ఇష్టం వచ్చినట్టు ఇ పీ.కే తేవాలని, లక్షే లక్ష్యం అనే నినాదంతో కార్మికులని కంటిమీద కునుకు లేకుండా కండక్టర్ డ్రైవర్లని మరి మెకానిక్లని ఇబ్బంది పెడుతున్నారని అధికారుల రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు చనిపోతున్నారు చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమ్మె డిమాండ్లని పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ ప్రభుత్వాన్ని మేనేజ్మెంట్ ను కోరుతున్నాం లేని యెడల మే 7 నుండి జరుగు సమ్మె యదావిధిగా జరుగుతుందని స్పష్టం చేశారు.

## తెదేపా సభ్యత్వం కార్డులను అందించింది

### సికింద్రాబాద్ తెదేపా ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా పటిష్ఠం చేసే విధానంలో భాగంగా ఇటీవల పూర్తిచేసిన తెదేపా సభ్యత్వం ప్రక్రియలో భాగంగా సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్ డివిజన్‌లో అట్టహాసంగా నిర్వహించారు. తెదేపా సీనియర్ నాయకుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో అంబానగర్‌లోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారందరికీ సభ్యత్వ కార్డులు అందజేసారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, పార్టీకి కార్యకర్తలే పునాదులు అని, వారి త్యాగాలవల్లే తెలంగాణలో అధికారంలో లేకపోయినా అత్యధిక కార్యకర్తలున్న పార్టీగా మన్ననలు పొందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగే ప్రవీణ్, సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, శ్రీశైలం, చంద్రమోహన్, రవి, రమేష్, యాదగిరితో పాటు సభ్యత్వం తీసుకున్నవారు పెద్దెత్తున పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీలంక ఇంటర్నేషనల్ స్టడీ టూర్

### తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.నర్సింగరావు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :హిమాయత్నగర్ : శ్రీలంకలో తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ స్టడీ టూర్ 28 ఏప్రిల్ నుండి మే 3 వరకు నిర్వహించినట్లు తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జ్ఞానం పెంపొందించుకునేందుకు ఇలాంటి టూర్ లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ టూర్ లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు టూర్ ముగించుకొని కొలంబో విమానాశ్రయం నుంచి శనివారం హైదరాబాద్ చేరుకున్నట్లు తెలిపారు. ఈ టూర్ లో కోశాధికారి కె.హుస్సేన్ వల్లి, ఉపాధ్యక్షులు కెవి.రమణ మూర్తి, బి.దుర్గా ప్రసాద్ రావు, జాయింట్ సెక్రటరీ జి.నాగరాజు, సీనియర్ సభ్యులు ఎస్.రామారావు, ఎ.రమేష్ బాబు, షేక్ అజాజ్, టి.వి.సుబ్బారావు, వై.సమ్మయ్య తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన కౌలె జగన్నాథం

### విశ్వకర్మల సమస్యలను వివరించి, పరిష్కరించాలని వినతి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః బిసి సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో అఖిల భారత విశ్వకర్మ మహా సభ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి రాష్ట్ర కోశాధికారి ఆవంచ మురళిధర్‌చారి కమిటి సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి విశ్వకర్మ సమస్యలను వివరించారు. వృత్తిలేక, ఉపాధిని కోల్పోయి సమాజంలో ఎంతో ఇబ్బంది పడుతున్న విశ్వకర్మలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. 50 సంవత్సరాలు దాటిన విశ్వకర్మలకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, విశ్వకర్మ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి విశ్వకర్మలకు పాలక మండలి సభ్యులుగా నియమించాలని, నిరుపేద విశ్వకర్మలకు ఇండ్లను వెంటనే ఇప్పించాలి, స్వర్ణకారులైన,కట్టె కోత మిషన్లపైన దాడులను వెంటనే అరికట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కౌలె జగన్నాదం తెలిపారు.

## ఆదివాసీ హక్కులను కాలరాసే ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

▶▶ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నక్సలైట్లతో చర్చలు జరిపి శాంతిని నెలకొల్పాలి ▶▶ ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ ) డిమాండ్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆదివాసీల హక్కులను కాలరాసే విధంగా కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ను వెంటనే నిలిపివేసి నక్సలైట్లతో చర్చలు జరిపి ఆదివాసీ హక్కులను కాపాడాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, (తుడుందెబ్బ) నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్స పోచయ్య, రాష్ట్ర అధ్యక్షులు కోట్నాక విజయ్, ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణలు మాట్లాడారు. ఈసందర్భంగా వారు ఏప్రిల్ 12 నుంచి 14వరకు ఆసి ఫాబాద్ జిల్లా జోడేఘాట్లో జరిగిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) డిక్లరేషన్ను చదివి వినిపించారు. దేశవ్యాప్తంగా, రాష్ట్రాల వారీగా ఆదివాసీల జీవన ప్రాంతాలల్లో ఆపరేషన్ కగార్ పేరు అల్లకల్లోలం సృష్టించి ఆదివాసీలను అడవుల నుంచి వంపించే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. చత్తీస్ఘడ్, బస్తర్ లాంటి ప్రాంతాల్లో ఆదివాసీలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతూ బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని కావునమావోయిస్టులు ప్రతిపాదించిన శాంతి చర్చలకు కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు స్పందించి వారితో చర్చలు జరిపి అడువుల్లో ప్రశాంత వాతావరణం కల్పించేలా కృషి చేయాలన్నారు. అలాగే ఎస్టీ రిజర్వేషన్ల ఆదివాసీలకు అందకుండా చేస్తున్న లంబాడీ, బంజారా, సుగారి, గోరు మాటీలను ఎస్టీ జాబితాలోంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాంగం అదివాసీలకు కేటాయించి ప్రత్యేక షెడ్యూల్, అధికరణాల ప్రకారం 29 జీవోను చట్టం చేయాలన్నారు. అలాగే 2006 ఆటవీ హక్కుల చట్టాని అమలు చేసి ఆదివాసీలకు ఆటవీహక్కుల శాశ్వత పట్టాలు ఇవ్వాలని ఆదివాసీల అసైన్డ్, లవాణీ పట్టాలను శాశ్వతపట్టాలుగా మార్చాలన్నారు. అంతేకాకుండా ఆదివాసీ వ్యాపార సంస్థ జిసిసికి ప్రత్యేక నిధులు కేటాయించి ఉ ద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే ఆదివాసీ ప్రాంతాలల్లో గిరిజనేతరులను అక్రమ వసలదారులుగానే పరిగణించి వారికి స్థిర, చర ఆస్తులను ఎటువంటి హక్కులను కల్పించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం సాగుబోయిన పాపారావు, ఆరెం అరుణ్ కుమార్, కల్తీ వెంకన్న, గౌరివేణి ప్రవీణ్కుమార్, గొడెం గణేష్, గొగ్గల్ల కోటయ్య, ఎస్.రాజేందర్, డాకర్ల రమేష్, చందా రఘుపతి, లక్ష్మణావు, సూర్యభాను తదితరులు పాల్గొన్నారు.

## యం.పి ఈటలను అవమానించినందుకే శిలాఫలకం తొలగింపు

▶▶ గ్రంథాలయ అధికారులను ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకులు భుజాలు తడుముకుంటున్నారు ▶▶ బిఎన్‌రెడ్డినగర్‌లో బిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి ▶▶ బి.జె.పి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఈనెల 1వ తేదీన ఎన్జీస్‌కాలనీ గ్రంథాలయ ప్రాంగణంలో గ్రంథాలయ భవనం యొక్క శంఖుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌ను తీవ్రంగా అవమానించడం జరిగింది. ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఎమ్మెల్యే తరువాత ఎంపి పేరును పెట్టడంతో పాటు చిన్న చిన్న అక్షరాలతో పేరు పెట్టడం జరిగిందని, దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్‌గిరి నుంచి అత్యధిక ఓట్ల మోజారిటీతో గెలిచిన ఎంపి ఈటెల రాజేందర్ ను అలా అవమానించడం సిగ్గు చేటని బిజెపి బిఎన్‌రెడ్డినగర్ అధ్యక్షుడు కొంతం నవకిషోర్‌రెడ్డి వాపోయారు. శనివారం బిఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎంపి ఈటెల ను అవమానించిన విషయం పట్ల బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు, కార్పోరేటర్ గ్రంథాలయ శాఖ అధికారులను ప్రశ్నించగా ఒకరిపై ఒకరు నెపం నెట్టుతు తమకు సంభంధం లేదన్నట్లుగా వ్యవహరించారు. దీంతో వారు ఆ చర్యలు పూనుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. దీనికి స్పందించాల్సింది ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ లేదా గ్రంథాలయ శాఖ అధికారులు కానీ టిఆర్ఎస్ నాయకులు భుజాలు తడముకుంటూ ముందుకు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తన చోటా, మోటా అనుచరులతో చదువు సంధ్యా లేని సన్నాసులతో బిజెపి నాయకుల పై వ్యక్తిగత విమర్శలకు దిగడం హేయమైన చర్య అన్నారు. శిలాఫలకాలు పగులగొట్టిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని, ఆ సంఘటన నేపద్యంలో ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదు అయిందని బిజెపి నాయకులు గుర్తు చేశారు. బిఎన్‌రెడ్డినగర్‌లో ఉన్న కళ్లు లేని క బోదుల్లాగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు దానిని చూసుకోవాలని హితవు పలికారు. సచివాలయనగర్ స్విమ్మింగ్ పూల్ శిలాఫలకంపై టిఆర్ఎస్ అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి పేరు ఎలా వచ్చిందని, ఏ హోదాలో ఆ పేరును పెట్టారని వారు ప్రశ్నించారు. ఎలాంటి అర్హత లేని వ్యక్తి పేరు శిలాఫలకంపై పెడుతూ భారత పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపి పేరు అవమానిస్తే మేము ఊరుకోవాలా, బిజెపి అంటేనే క్రమశిక్షణ, క్రమ శిక్షణ అంటేనే బిజెపి అని బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత నాయకులు, కేడర్ కూడా పిచ్చి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని, సోషల్ మీడియాలో చిల్లర మల్లర మాటలతో ఉన్న పరువును కాస్త ఊడదీసుకుంటున్నారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. మా ప్రజా ప్రతినిదులను అవమానిస్తే మేము తిరగబడతామని, ఎట్టి సహించేది లేదని బిజెపి నాయకులు హితువు పలికారు. పార్టీ కోసం పార్టీ నాయకత్వాన్ని రక్షించుకునేందుకు ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల్లా ముందుకు వస్తారని, మా స్థానిక బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కావాలని చిల్లర రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పే రోజులు మందే ఉన్నాయని బిజెపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, సీనియర్‌నాయకులు శంకర్ గౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, సుధీర్, కామేష్, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, రమేష్, మధుసూదన్, విజయ్, కిషోర్‌కుమార్, గౌరీశంకర్, సురేష్‌కుమార్, సాయిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు సన్మానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాజంలోని అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ సమాజ శ్రేయస్సు కోసం ప్రజల్ని చైతన్యవంతులను చేసేందుకు నిరంతరం కృాఎషి చేస్తున్న పత్రికలకు,పాత్రికేయులకు ప్రజలందరూ గుర్తించాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు ఏపీ ట్రిబనల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం బర్కత్పూరాలోని ఆయన కార్యాలయంలో ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 30 సంవత్సరాల పైగా పత్రికా రంగంలో విశేష సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్టులు జూలూరి రమేష్, గోరిగ రమేష్ లను ఈ సందర్భంగా జస్టిస్ వామన్ రావు ఘనంగా సత్కరించి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులను అందజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ..సమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తి చూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే జర్నలిస్టులు అందరికీ శుభాకాంక్షలు అని జస్టిస్ జస్టిస్ హోమన్ రావు తెలిపారు.తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షత ఉపన్యాసం చేస్తూ.. గత 30 సంవత్సరాలకు పైగా వివిధ పత్రికలలో సీనియర్ జర్నలిస్టుగా పలు ప్రత్యేక కథనాలు, ప్రజల కోసం రాసి ప్రజల ఆదరాభిమానాలను పొందిన శ్రీ జూలూరి రమేష్ మరియు గొరిగే రమేష్ లకు ఈ ఏడాది సన్మాని సన్మానిస్తున్నట్టు తెలిపారు.పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు పత్రిక స్వేచ్ఛపై అవగాహన కల్పించడానికి ఈరోజు ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని ప్రపంచమంతా జరువుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా ఆరెకటిక సంఘం సీనియర్ నాయకుడు బి సూర్య ప్రముఖ సంఘ సేవకులు జి వేణుగోపాల్ తోపాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు జూలూరి రమేష్ మరియు గరిగే రమేష్ లకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# శిల్పా లే ఔట్ ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలి : కమిషనర్ కర్ణన్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శిల్పా లే ఔట్ ఫ్లైఓవర్ పనుల్లో వేగం పెంచాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మల్కం చెరువు, గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు చేపట్టిన రెండో దశ శిల్పా లే ఔట్ ఫ్లైఓవర్ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలి ంచారు. హెచ్ సిటీ ప్రాజెక్ట్ ద్వారా ఖాజాగూడ చౌరస్తా వద్ద చేపట్టనున్న ఫ్లై ఓవర్ అండర్ పాస్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మల్కం చెరువు పరిసరాల్లో పర్యటించిన బల్దియా కమిషనర్ కు శానిటేషన్, కుక్కల బెడద పై వాకర్స్ ఫిర్యాదు చేశారు. వాకర్స్ కు ఇబ్బంది లేకుండా నిర్వాహకులతో మాట్లాడి చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. సుందరీక రించిన మల్కం చెరువులోకి మురుగు నీరు ఎక్కడి నుంచి వస్తుందని అధికారులను ప్రశ్నించారు.దుర్గం చెరువు నుండి, చుట్టుపక్కల ఇళ్లనుండి మురికి వస్తున్నట్లు అధికారులు కమిషనర్ కు వివరించారు. మురుగు నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ కర్ణన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే శిల్పా లే ఔట్ రెండో ఫేస్ ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన కమిషనర్.. ఫ్లైఓవర్ పనులను ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని, ఇంకా ఎన్నాళ్లు చేస్తారని అసహనం వ్యక్తం చేశారు. భూసేకరణ పూర్తిచేస్తే సర్వీస్ రోడ్డు కూడా పూర్తవుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్లు కమిషనర్ కు తెలిపారు. భూసేకరణ ప్రక్రియ పూర్తికి వెంటనే చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు సూచించారు. కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ బి. హేమంత్ సహదేవ్ రావు, శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఎస్ ఈ బాలాజీ, ప్రాజెక్టు ఈఈ నమ్యానాయకి, డిఈఈ హరీష్, యుబిడీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీమంత్రి



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజన్ లోని ఎస్సార్ నగర్ లో గల శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు.ఆలయ 30 వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయంలో నిర్వహించిన పూజలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడ్డు కుమార్,ఈఓ నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, గుడిగె శ్రీనివాస్ యాదవ్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌కె నగర్‌లో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, రైల్వే అధికారుల పర్యటన





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్ కె నగర్ లో శనివా రం రైల్వే ఉన్నతాధికారులు,మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. నూతనంగా నిర్మిస్తున్న దయానందనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను వారు పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆర్ కె నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ..ఈ స్టేషన్ కు ఆర్ కే నగర్ రైల్వే స్టేషన్ గా నామకరణం చేయాలని కోరారు. అదే విధంగా రైల్వే స్టేషన్ నుండి ఆర్ కె నగర్ స్ట్రీట్ నెంబర్ 1,2 నుండి బయటకు వెళ్లేందుకు ఒకే మార్గాన్ని ఇవ్వ డంతో రోడ్లు ఇరుకుగా మారి, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బయటకు వెళ్లేందుకు 2 (ఎగ్జిట్) మార్గాలను ఇవ్వాలని, ఆర్ కె నగర్ రైల్వే స్టేషన్ కి వెళ్లే మార్గంలో గల బిల్డింగ్ పై విద్యుత్ లైన్లు అడ్డుగా ఉన్నాయని రైల్వే అధికారులు ఎమ్మె ల్యేకు తెలపడంతో, వెంటనే ట్రాన్స్ కో అధికా రులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాన ని ఎమ్మెల్యే చెప్పారు. ఆర్.కె.నగర్ గా పేరు మార్పుకు, రైల్వే స్టేషన్ నుండి బయటకు వెళ్లే మార్గాలు రెండు గేట్లు ఏర్పాటు చేసేందుకు రైల్వే ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు. కాలనీ వాసుల వినతి మేరకు ఎమ్మెల్యే, ఆర్ కె నగర్ లోని నేషనల్ హైస్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రథమ శ్రేణి సాధించిన విద్యార్థు లను శాలువాలతో సత్కరించి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఏడిఆర్ఎం రెహమాన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనిరుద్ పవర్, శశాంక్ నామ్దేవ్, అరుణ్ శర్మ, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లు సురేష్ ,పవన్, నాగలింగబాబు, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయ కులు మేకల రాముయాదవ్, చిన్నయాదవ్, హేమంత్ పటేల్ , గోపాల్ సింగ్, బంటి, సతీ ష్, రాజశేఖర్, ఆర్కే నగర్ కాలనీవాసులు సోమశేఖర్, రాఘవేంద్ర, కెవివిఎస్ఎస్ గుప్తా, రవికిరణ్, సాయినాథ్, శివకుమార్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సంజీవని హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కొంపల్లి, మేజర్‌న్యూస్‌: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జై భైరి కాలనీలో గల శ్రీశ్రీశ్రీ సంజీవని హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కులగణన నిర్ణయం భేష్

## మోడీకి పాలాభిషేకం చేసిన బీజేపీ నేత ఉమా మహేందర్



చార్మినార్, మేజర్ న్యూస్: దేశంలో జనగణనతో పాటు కులగణన చేయటానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని గోల్కోండ బీజేపీ ప్రెసిడెంట్ ఉమా మహేందర్ పేర్కొన్నారు. బీసీల పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి ఈ కులగణనతోనే తేలిపోయిందన్నారు. బీజేపీ వెనకబడిన వర్గాలకు కూడా పెద్దపీట వేస్తుందన్నారు. కులగణన చేపట్టాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ శనివారంనాడు హైదరాబాద్ పాతబస్తీలోని పురానాపూల్ నందు మోడీ చిత్రపట్టానికి ఉమా మహేందర్ తోపాటు పలువురు బీజేపీ నేతలు పాలాభిషేకం చేశారు.

# మాతృదేవో భవ నృత్య రూపకం మనోహరం





రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: పౌరాణిక ప్రబంధ సాహిత్యాలలోని ప్రధాన సంఘనలు గ్రహించి ప్రముఖ నాట్య గురువు డాక్టర్ ఉషా గాయత్రి రూపకల్పన చేసిన మాతృదేవో భవ రూపకంను కూచిపూడి నాట్య శైలిలో ఉషా గాయత్రి శిష్య బృందం మనోహరంగా నర్తించారు. నృత్య కిన్నెర నిర్వహణలో రవీంద్రభారతి ప్రధాన వేదికపై డాక్టర్ ఉషా గాయత్రి 70వ జన్మదినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి పాల్గొని మాట్లాడుతూ నాట్యం ధ్యానం అన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత నాట్య సాధనతో వస్తాయని పేర్కొన్నారు. ఉషా గాయత్రి ఆరు దశాబ్దాలు నాట్య కళకే అంకితమై తన గురువు వద్ద నేర్చుకున్న కళను తదుపరి కాలంలో వందల మందికి శిక్షణ ఇవ్వడం గురుపరంపర సంప్రదాయానికి నిదర్శనం అని అభినందించారు. వేదికపై ఉషా గాయత్రి బృందం ఆమెకు గురు సత్కారం చేశారు. సంగీత, నాటక అకాడమీ చైర్మన్ డాక్టర్ అలేఖ్య, సాహిత్యవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశంలు ఉషా గాయత్రి 70వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ శాస్త్రీయ సంగీత గాయని వ ల్లీ శర్మను ఉషా గాయత్రి తమ తల్లిదండ్రుల పేరిట ఏర్పరచిన పురస్కారంతో సత్కరించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు ఐపిఎస్ అధికారి డాక్టర్ ఆర్. ప్రభాకర్‌రావు, కార్యదర్శి మద్దాళి రఘురామ్, పారిశ్రామికవేత్త రామ్ పాపారావు, కిన్నెర రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ హేమంత్‌కు శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్ హేమంత్ తో భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.. నూతతంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ తో రవీందర్ యాదవ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజవకర్గంలోని పలు సమస్యలను ఆయనకు వివరించినట్లుగా వెల్లడించారు. శేరిలింగంపల్లి కమిషనర్ గా హేమంత్ రావడంతో అభివృద్ధి వేగంగా సాగుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు. అలాగే సమావేశంలో పలు డివిజన్ లో చేపట్టాల్సిన పనులను, ప్రజలకు ఉన్న సమస్యలను వివరించారు. శేరిలింగంపల్లి అభివృా ఎద్ధికి తీసుకోవాల్సిన చర్యలను కమిషనర్ కు రవీందర్ యాదవ్ తెలిపారు.




మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గౌతంనగర్ రైల్వే గేట్ సమీపంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ పరిశీలించారు
-(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

# మృదుమధురంగా సాగిన మువ్వల సవ్వడి

## నాట్యకళకు తిరిగి ప్రాణం పోశారన్న కళాకృష్ణ, వినోద్ అగర్వాల్



హైదరాబాద్, మేజర్ న్యూస్:ఒకవైపు కూచిపూడి.. కథక్.. భరతనాట్యం..ఆంధ్రనాట్యం..ఇలా దేశం లోని వివిధ ప్రాంతాల్లో ప్రశస్తి చెందిన నృా ఎత్యరూపాలన్నీ ఒక్కచోట కొలువుదీరాయి. 20 అకాడమీలకు చెందిన 150 మందికి పైగా నృాఎత్య కళాకారిణులు, కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. బేగంపేట గ్రీన్ల్యాండ్స్లోని సెస్ ఆడిటోరియం వేదికైంది. శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ మువ్వలసవ్వడి ప్రతిధ్వనించింది. సాంస్కృాఎతిక కళారూపాలకు,భారతీయ సంప్రదాయ నృాఎత్యానికి పెద్దపీట వేసే మహోన్నత లక్ష్యంతో ఏర్పాటుచేసిన అమృాఎత కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వినోద్ అగర్వాల్, కేంద్ర సంగీత, నాటక అకాడమీ అవార్డు గ్రహీత, ఆంధ్రనాట్య గురువు కళాకృాఎష్ణ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఇంతమంది కళాకారులను ఒక్క చోటకు తీసుకురావడం, ఇన్ని రకాల కళారూపాలను ఒకే వేదికపై ప్రదర్శింపజే యడం ద్వారా అందరినీ అలరించడంతో పాటు.. నాట్యకళకు తిరిగి ప్రాణం పోశారని నిర్వాహకు లైన అమృాఎత కల్చరల్ ట్రస్టును వారు ప్రశంసించారు. సాయంత్రం 5 గంటలకు నిర్వహించిన అవార్డుల బహూకరణ కార్యక్రమం లో ముందుగా న్యాయ నిర్ణేతలు శిరూషా అమర్, పద్మ దెందులూరి, వనశ్రీ ప్రొద్దుటూరు, వీణా గణేశ్, సునీలా గొల్లపూడి, స్మృ ఉదయ్ మహంతి, చైతన్య కుసుమప్రియ.. తాము ఏయే అంశాల ఆధారంగా విజేతలను నిర్ణయించామో చెప్పారు. ఈ కార్యక్రమం 20 అకాడమీలు పాల్గొన్నారు. నృాఎత్య కౌశలంతో వేదికపై అద్భుతాలు సృాఎష్టించారని వారు ప్రశంసించారు. ముద్ర, అభియనం, బృాఎంద స్ఫూర్తి, ప్రేక్షకుల నుంచి స్పందన, వస్త్రాలంకరణ, డిజిటల్ స్పాట్లైట్ లాంటి విభాగాలలో పలువురికి అవార్డులు అందించారు. నృాఎత్యాంజలి కూచిపూడి నాట్యాలయం,లహరిశ్రీ నృాఎత్యనికేతన్, నాట్య సంధ్య కూచిపూడి నృాఎత్య అకాడమీ, ఎస్కేఎం ఫైన్ ఆర్ట్స్ అకాడమీ, తరంగిణి కథక్ కేంద్ర, శ్రీ రాధికా సంగీత, నృాఎత్య అకాడమీ, నిశృాఎంకల నృాఎత్య అకాడమీ, రింద శరణ్య కూచిపూడి నృాఎత్య అకాడమీ, శ్రీదేవి నాట్యాలయ, యోగిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, కళా నృాఎత్యనికేతన్, శారదా కళాక్షేత్ర, భావనాస్ కూచిపూడి నృాఎత్య అకాడమీ, నృాఎత్యజ్యోతి డాన్స్ స్కూల్, శాంకరి కూచిపూడి నృాఎత్య, సంగీత అకాడమీ, సుమేధసెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, కళాభూమి, శ్రీ చైతన్య కూచిపూడి కళాక్షేత్రం, నృాఎత్యకిన్నెర, ద టెంపుల్ డాన్స్, సమన్వయ డాన్స్ కంపెనీల నుంచి 143 మంది నృా ఎత్య కళాకారులు ఇందులో పాల్గొని తమ నృాఎత్య ప్రదర్శనలతో ఆహూతులను అలరించారు. అమృా ఎత కల్చరల్ ట్రస్టుకు చెందిన విశాల్ ఆర్య, రేవతి వుప్పాల, సీతా ఆనంద్ వైద్యం, అనుపమ నిర్వహణ కమిటీ బాధ్యతలు చూసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగిస్తున్నాం. నృాఎత్యాన్నే వృాఎత్తిగా స్వీకరించే కళాకారులకు స్కాలర్షిప్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. యువ కళాకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులు రాజేష్ పగడాల, భార్గవి పగడాల మాట్లాడుతూ, మేం ప్రతియేటా నాట్యతోరణం పేరుతో ఒక వార్షిక నృాఎత్య పండుగ నిర్వహిస్తున్నాం. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న.. వివిధ నృాఎత్యరీతులకు చెందిన పలువురు లబ్ధప్రతిష్ఠులైన కళాకారులు పాల్గొంటారు. ఇది కళలు సంస్కృాఎతి, సంప్రదాయాల ఉత్సవంలా ఉంటుంది. ఇప్పుడు నిర్వహించిన మువ్వల సవ్వడి కార్యక్రమం కూడా.. దేశంలోని అన్ని కళారీతులకు ప్రాతినిధ్యం వహించింది. హైదరాబాద్లో ఆయా రీతుల కళాకారులకు మంచి అవకాశాలు కల్పించడం, వివిధ నృాఎత్య అకాడమీలతో కలిసి పనిచేయడం, మరింత మందిని వీటివైపు ఆకర్షితులయ్యేలా చేయడం మా ప్రధాన ఉద్దేశం. మువ్వల సవ్వడి కార్యక్రమం ద్వారా హైదరాబాద్ నగరాన్ని శాస్త్రీయ నృాఎత్యానికి ప్రధాన కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. ఇక్కడ చేసే ప్రతి ప్రదర్శన భారతీయ సాంస్కృాఎతిక స్ఫూర్తిని ప్రతిధ్వనిస్తుందని తెలిపారు.

# భారతదేశంలో మొదటి 'గోల్డ్ మెల్టింగ్ ఏటీఎం

## ఏఐ ఆధార స్మార్ట్ ఆల్-ఇన్-వన్ నెక్స్ట్-జెన్ గోల్డ్ ఏటీఎం

## బంగారు లావాదేవీలలో విప్లవాత్మక మార్పులు








హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): బంగారు లావాదేవీలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. సాంకేతికతతోనే ఇది సాధ్యమవుతుంది. దీనికి గోల్డ్సిక్కా 2022లోనే పూనుకుంది. అయితే, మరింత ఆధునికతతో ప్రజలలోకి వెళ్లడంలో భాగంగా భారతదేశంలో మొదటి 'గోల్డ్ మెల్టింగ్ ఏటీఎం'ను బేగంపేటలో ఈరోజు ప్రారంభించింది. ఈ సందర్భంగా గోల్డ్సిక్కా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఏస్ వై తరుజ్ మాట్లాడుతూ,ఈ ఏటీఎం ద్వారా బంగారాన్ని కొనడం, అమ్మడం, మార్చడం, లీజుకు ఇవ్వడం, డిజిటైజ్ చేయడం చేయవచ్చన్నారు. బంగారు రుణాలు మినహా అన్ని సేవలు ఇది అందిస్తుందని చెప్పారు. ఇందులో మనం ఆభరణాలు కూడా కొనుగోలు చేయవచ్చన్నారు. ఇది పూర్తిగా ఆటోమేటెడ్ టెలర్ మెషిన్ అన్నారు. ఎటువంటి మానవ జోక్యం ఉండదన్నారు. ప్రపంచంలో మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత గోల్డ్ మెల్టింగ్ ఏటీఎం ఇదన్నారు. ఈ అత్యాధునిక యంత్రం బంగారానికి సంబంధించిన అనేక సేవలు సమగ్రంగా అందిస్తుందన్నారు. భారతదేశంలో మొట్టమొదటి రియల్ టైమ్ గోల్డ్ ఏటీఎం 2022లో ప్రవేశపెట్టామని, ఈ విజయంతో తదుపరి తరం ఏటీఎం మరింత ఆధునికతతో ముందడుగు వేశామన్నారు. ప్రత్యేకంగా ఈ ఏటీఎంలో అగ్యుమెంటెడ్ రియాల్టీ (ఏఆర్) అనుభూతి లభిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా వినియోగదారులు ఆభరణాలను వర్చువల్గా ధరించవచ్చని, నచ్చితే కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఇది ప్రపంచంలో మొదటి 'ఆల్-ఇన్-వన్ గోల్డ్ ఏటీఎం'అన్నారు. ప్రపంచంలో మొదటి 'గోల్డ్ రియల్టైమ్ ఏటీఎం'ఎంతో ఆదరణ పొందిందన్నారు. భారతదేశంలోని చాలా రాష్ట్రాల లోనూ,విదేశాలలోనూ ఉన్నాయన్నారు. దుబాయ్ ,కైరో, రష్యా, టాంజానియా వంటి దేశాలలో అందుబాటులో కలవన్నారు. ఇకపై బంగారం కేవలం ఆభరణంగా కాకుండా, అది ఒక అసెట్ గా మారుతుందన్నారు. భవిష్యత్తులో ఇది కరెన్సీగా పరిగణించే అవకాశం ఉందన్నారు. క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా బంగారం కొనుగోలు చేయవచ్చు వినియోగదారులు బంగారం అమ్మేటప్పుడు గోల్డ్ ను ఈ మెషిన్లో డిపాజిట్ చేయాలన్నారు. మొదట మెల్ట్ చేసి బంగారం స్వచ్ఛతను పరిరక్షిస్తుందన్నారు. అనంతరం ఆ బంగారానికి గల విలువను స్క్రీన్ పై చూపిస్తుంది, వినియోగదారులు ఆ విలువకు అంగీకారం తెలిపితే ..ఆ మొత్తాన్ని ఆయన బ్యాంక్ ఖాతా లోకి ట్రాన్స్ఫర్ చేస్తుంది. పాత బంగారాన్ని కొత్త బంగారంగా మార్పిడి చేసుకునే అవకాశం కూడా కలదు. ఈ మెషిన్ ద్వారా ఈటీఎఫ్ (ఈటీఎఫ్ ఎక్స్ఛేంజ్ (ట్రేడెడ్ ఫండ్స్) కొనుగోలు చేయవచ్చు. సెబీ, ఇతర నియంత్రణ సంస్థలతో కలిసి పని చేస్తున్నామన్నారు. ఈ మెషిన్ ద్వారా ఆభరణాలు కొనుగోలు చేసే అవకాశం కలదు. డిజిటల్ వాలెట్కు డబ్బు ట్రాన్స్ఫర్ చేయడంలో ఇది సహాయపడుతుందని తెలిపారు. బంగారం డిపాజిట్ చేసిన తర్వాత డబ్బు బ్యాంక్ ఖాతాలోకి రావడానికి సుమారు 30 నిమిషాలు పడుతుందన్నారు. ఈ సమయంలో డిపాజిటర్ ఫొటో తీస్తుందన్నారు. ఆధార్ కార్డు, ఐడీ ప్రూఫ్ను వెరిఫై చేస్తుందన్నారు. ఏమైనా మోసపూరిత కార్యకలాపాలు గమనిస్తే మెషిన్ ఆ బంగారాన్ని స్టాప్ చేస్తుందన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తుందని తెలిపారు. ఈ గోల్డ్ ఏటీఎంపై ఫిజికల్ హ్యాకథాన్, సాఫ్ట్వేర్ హ్యాకథాన్, హార్డ్వేర్ హ్యాకథాన్ పూర్తయ్యాయన్నారు. ఇప్పటివరకు ఈ మెషిన్ను హ్యాక్ చేయగలిగిన వారు ఎవరూ లేరన్నారు. ఒక్కో మెషిన్ ఖర్చు సుమారు రూ. 40 లక్షలు అన్నారు. మన దేశంలో 14 ఏటీఎంలు, అంతర్జాతీయంగా 3 ఏటీఎంలు ఉన్నాయన్నారు. వచ్చే ఏడాదిలో దేశవ్యాప్తంగా 100 గోల్డ్ ఏటీఎంలు, ప్రపంచవ్యాప్తంగా 100 ఇన్స్టాల్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రతి లావాదేవీ డిజిటల్గా రికార్డవుతుంది పూర్తి వివరాలతో కూడిన రిపోర్ట్ అందుతుందన్నారు. మధ్యవర్తులు, హిడెన్ చార్జీలు ఉండవన్నారు. ఈ ఏటీఎం 24/7 అందుబాటులో ఉంటుందన్నారు.పైనా, ఎక్కడైనా వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.

# ప్రవచనం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఆది శంకరాచార్య జయంతి ఉత్సవాలు బైరామల్ గూడ లోని సువర్ణ భారతీ గో శాల లో ఐదో రోజు ప్రముఖ ప్రవచన కర్త పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు సందేశాత్మక మాటల తో సభికులను ఆకట్టుకున్నారు. ఆది శంకరాచార్య తను 8 వ శతాబ్దం లో కవులు, పండితులు తమ మాటల తో కరుణ, జాలి ప్రజల్లో తీసుకొచ్చారని అవే మాటలు ఈ మధ్య ప్రధాని నరేంద్ర మోదీ గుర్తు చేశారు అని గరికిపాటి నరసింహారావు చెప్పారు. ఈ కార్యక్రమం ను తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ నేతృాఎత్వం లో సభ జరిగింది. ఈ క్రమంలో బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి , సౌందర్య లహరి మతి కొండూరి పద్మావతి , ట్రస్ట్ కార్యదర్శి గుండా మల్లయ్య గుప్తా, కే.సతీష్, నాగేష్, బ్రాహ్మణ సంఘ నాయకులు మంగు రాఘవ రావు, నవీన్, శశిధర్, సుజాత , రజిత ఇతరులు పాల్గొన్నారు. వందల సంఖ్య లో ఆస్తిక మహాశయులు ఈ ప్రవచనాన్ని విన్నారు

## లబ్ధిదారునికి 'సీఎంఆర్ఎఫ్' చెక్ పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి 138 డివిజన్ ఓల్డ్ సఫిల్ గూడకు చెందిన ముప్ప రి శెట్టి అంజయ్య అనారోగ్యంతో బాధపడు తున్నాడు. మెరుగైన వైద్యం కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులు ద్వారా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును సంప్రదించాడు.ఆయన సహకారంతో సీఎం ఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా, దీనిని పరి శీలించిన సీఎం రేవంత్ రెడ్డి వైద్య చికిత్స కోసం రూ 36,000 మంజూరు చేశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన సంబంధి త చెక్కును మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు శనివారం ఆనంద్ బాగ్ లోని ఆయన క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ చేతుల మీదుగా బాధితుడికి అందజే శారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి కే శ్రీను, నిరంజన్, సంతోష్, యూసుఫ్, సలీం, సత్యనారాయణ, చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ ఇన్ఛార్జీలతో ప్రత్యేకంగా సమావేశం అయిన ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఖైరతాబాద్ జోన్ పరిధిలోని అన్ని స్పోర్ట్స్ కాంప్లెక్స్,స్విమ్మింగ్ఫూల్లలో సమ్మర్ క్యాంపును దిగ్విజయంగా నిర్వహించేందుకు స్పోర్ట్స్ ఇన్ఛార్జీలందరు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం ఆదేశించారు. శనివారం చాదర్ఘాట్లోని విక్టోరియా ప్లే గ్రౌండ్లో స్పోర్ట్స్ ఇన్ఛార్జీలతో నిర్వహించిన రివ్యూ మీటింగ్లో రహీనా బేగం పాల్గొని,వారికి తగిన దిశ,నిర్దేశం చేశారు. సమ్మర్ క్యాంపును విజయవంతం చేసేందుకు ఇచ్చిన టార్గెట్లను స్పోర్ట్స్ ఇన్ఛార్జీలు పూర్తి చేయాలని,సభ్యత్వాన్నికూడ మరింత పెంచాలని ఆమె సూచించారు. సమ్మర్ క్యాంపులో క్రీడాకారులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండ పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని రహీనా బేగం తెలిపారు.

# దేశ చరిత్రలో సన్న బియ్యం పథకం ఓ చారిత్రాత్మకక నిర్ణయం

## -రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.....




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః దేశ చరిత్రలో సన్న బియ్యం పథకం ఒక చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పౌర సరఫరాల శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి,సివిల్ సప్లయ్ కమీషనర్ డి.ఎస్. చౌహాన్,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితోకల్సి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీలో ఏక్కడకూడా రాజీపదోద్దుఅని ,ప్రభుత్వం బియ్యం పథాకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. హైదరాబాద్ జిల్లాలో ఏమ్మెల్సీ ఏన్నికల కోడ్ ఉన్నందున సన్న బియ్యంను అందించలేకపోవడం జరిఇందని ఆయన గుర్తు చేశారు. సివిల్ సప్లయ్ అధికారులందరు అన్ని పాయింట్లలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ఇక్కడకూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా సాఫీగా సాగేవిధంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది కొరత ఉన్నందున,పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 653 రేషన్ షాప్లల్లో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందాలని, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,జిల్లాలో ఇప్పటివరకు 14,500 మెట్రిక్ టన్నుల సన్న బియ్యంను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో రెండు రోజుల్లోనే 30శాతంకుపైగా సన్న బియ్యాన్ని అందించామని,జిల్లాలో సరిపడా ప్రభుత్వ గోదాములను లేకపోవడంతో ప్రభుత్వ స్థలాల్లో గోదాములు ఏర్పాటుకై ప్రతిపాదనలు అందించాలని సివిల్ సప్లయ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత రెండు రోజులనుంచి అన్ని రేషన్ దుకాణాలనుంచి సన్న బియ్యంను తీసుకువెళ్ళుతున్నారని ఆయన చెప్పారు. నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రసంగిస్తూ పేద సంక్షేమంకోసం ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలకు శ్రీకారంచుట్టిం దని,ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం పేదలకు ఓ వరంలాంటిదని,దేశ చరిత్రలోనే ఈ పథకం కొత్త అధ్యాయానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారంచుట్టిందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి లబ్ధి చేకూర్చే విధంగా ఉన్నాయని,అన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం ప్లెక్సిలు ఏర్పాటు చేయాలని ,నిరంతరం పర్యవేషణ చేపట్టాలని,సివిల్ సప్లయ్ అధికారులను,సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ జిల్లాలో 653 రేషన్ షాపుల్లో 6లక్షల 39వేల మంది తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారని,ఇప్పటివరకు 30శాతం మేరకు సన్న బియ్యంను రేషన్ షాప్లద్వారా కార్డు హోల్డర్లకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరికొన్ని గోదాములు అవసరం ఉన్నదని,,ప్రభుత్వ భూముల్లో గోదాములు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మకుందరెడ్డి,బల్దియా అదనపు కమీషనర్ చంద్రకాంత్,జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రమేష్,ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,డి.టి.లు, ఏ.ఎస్.ఓ.లు,ఇన్స్పెక్టర్లు, ఏస్సీ,ఏస్టీ,బి.సి.,మైనార్టీ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ - జేఈఈ సిద్ధతకు తెలుగు యూట్యూబ్ ఛానెల్ ప్రారంభం చేసిన,ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్

### 812 తరగతుల విద్యార్థుల కోసం ప్రత్యేక సెషన్లను తెలుగులో నిర్వహిస్తుంది




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): టెస్ట్ సిద్ధత సేవలలో దేశవ్యాప్తంగా ఆధిపత్యం వహించే ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తన పరిధిని విస్తరించి, నీట్-జేఈఈ పరీక్షల భావితరాలకు ప్రత్యేకంగా తెలుగు యూట్యూబ్ ఛానెల్ను ప్రారంభించింది. 8 నుంచి 12 వరకు చదువుతున్న విద్యార్థులకు విలువ చేర్చే మద్దతును అందించేందుకు రూపొందించిన ఈ ఛానెల్, వారి స్థానిక భాషలో ఉన్నత నాణ్యతా విద్యాసాంప్రదా యాన్ని అందిస్తుంది. ఈ కొత్త వేదిక ద్వారా, విద్యార్థులు ఫిజిక్స్,కెమిస్ట్రీ, గణితం, జంతుశాస్త్రం ,సస్యశాస్త్రం వంటి కీలక విషయాల క్లిష్ట సూత్రాల ను తెలుగులో వీడియో పాఠాల రూపంలో స్వీయగమనంతో పునఃసమీక్షించుకోవచ్చు. భౌగోళిక స్థానం పాఠ మాధ్యమం ఎటువైనా సంబంధం లేకుండా,నీట్- జేఈఈ అభ్యర్థుల సిద్ధతను మరింత బలోపేతం చేయడమే ఈ ఛానెల్ లక్ష్యము.ఈ కార్యక్రమంపై మాట్లాడుతున్న ధీరజ్ కుమార్ మిశ్రా, చీఫ్ అకడెమిక్ అండ్ బిజినెస్ హెడ్, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ తెలిపారు. భాషను నేర్చుకోవడంలో అది శ్రమగా మారకూడదని మేము గుర్తుచేసుకుంటు న్నాము. మా తెలుగు యూట్యూబ్, ఛానల్ ప్రారంభంతో, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు వారి ప్రాథమిక విషయాల అవగాహనను లోతుగా పెంపొందించుకునేందుకు సులభంగా తెలియజేసే, ఫలవంతమైన వేదికను అందిస్తున్నందుకు గర్వపడుతు న్నాము. ఈ కొత్త వనరు విద్యార్థులు దేశంలోనే అత్యంత క్లిష్టమైన పరీక్షలకు సిద్ధమవుతున్నప్పుడు, తమ భాషలో నేర్చుకోవడం, పునఃసమీక్షించడం వంటి తాత్కాలికం స్వేచ్ఛను ఇస్తూ, వారు ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించుకునేం దుకు ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులకు విలువైన సాధనం గా నిలవడానికి ఈ ప్లాట్ఫారమ్ లో విద్యా వీడియోల తరం, పరీక్షా-నిర్దిష్ట వ్యూహాలు మొదలైనవి అందుబాటులో ఉన్నాయి. ఈ అకడెమిక్ సామగ్రిపై అదనంగా, ఛానల్లో ప్రేరణాత్మక టాప్పర్ పాడ్కాస్టు, ఓసాహన సెషన్స్ కూడా ఉన్నాయి, ఇవి అభ్యర్థుల మనోధైర్యాన్ని పెంపొందిస్తాయి. సులభంగా నావిగేట్ చేసుకున్న శిక్షణా కంటెంట్ ఉచితంగా అందుబాటులో ఉంచడం వలన, సంప్రదాయ కోచింగ్ పద్ధతులకు ప్రాప్యత లేని విద్యార్థులు కూడా నిపుణతను ఈ లక్ష్యిత సెషన్స్ ద్వారా చవకగా పొందగలరు అని ఆయన వెల్లడించారు.

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును కల్సి అభినందనలు తెలియజేసిన టి.ఎన్.జి.ఓస్. కేంద్ర సంఘం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో టి.ఎన్.జి.ఓ.స్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్. ముజీబ్హుస్సేనీల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందంకల్సి ప్రత్యేకంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి,అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగులు ఏదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అన్ని విషయాలతో అవగాహన నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఉందని వారు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి గారితోపాటు క్యాబినేట్ మంత్రుల దృష్టికి తీసుకెళ్ళి ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించడంకోసం తమవంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 13.50 లక్షల ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,గెజిటెడ్ అధికారుల,పెన్షనర్ల,కాంట్రాక్ట్,ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పక్షాన పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వానికి,ఉద్యోగ సంఘాలకు వారధిగా ఉంటూ ఉద్యోగుల్లో ఉండే అసంతృప్తిని తొలగించేవిధంగా నూతన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తగిన చొరవ తీసుకుంటారని వారు అభిప్రాయపడ్డారు. ఈ క్రార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు కె. లక్ష్మణ్,సత్యనారాయణగౌడ్,ఎస్. విక్రమ్కుమార్,కురాడి శ్రీనివాస్,ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్: శనివారం సాయంత్రం ఈదురు గాలితో కురిసిన భారీ వర్షం కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలు జలమయమైనాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. రోడ్లపై నీళ్ళు చేరి ట్రాఫిక్ జామ్ అయింది. ముఖ్యంగా రూ 450 కోట్లు వెచ్చించి నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు నాణ్యత లోపం బట్టబయలైంది. చిన్న పాటి వర్షానికే గాలికి రేకులు ఎగిరి కింద పడ్డాయి

# పదో తరగతి పరీక్షల్లో సెయింట్ జోసెఫ్స విద్యార్థుల అద్భుత విజయం



కాప్రా, మేజర్ న్యూస్: ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్స నవ జీవన్ విద్యాలయ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులు జె. అమృాఎత వర్షిణి (571 మార్కులు), జ్ఞాన శ్రీ 551, ఎం అనురాధ 542, బి లహరి 541, ఎస్ భార్గవి 536, బి మాధుర్య 525, శారోన్ రోజ్ 512, దేవి శ్రీ 505 పాఠశాల నిర్వాహకులు ఫాదర్ జిత్తు (అడ్మినిస్ట్రేటర్), ఫాదర్ మార్టిన్ మాథ్యూ (బర్ సర్), ప్రిన్సిపల్ శైలి సాము యేల్ హృాఎదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల ఈ ఘన విజయాన్ని పాఠశాల యాజమాన్యం ప్రశంసించింది

# భారత విద్యా విప్లవానికి పునాది వేసిన లీడ్ గ్రూప్

## • అత్యుత్తమ పాఠశాలలు విద్యాగురువులకు సన్మానం, శిక్షా అవార్డ్స్ 2024-25 ప్రదానం




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి:) భారత విద్యా విప్లవానికి పునాది వేసిన దార్శనికులను లీడ్ గ్రూప్ సత్కరించింది. భారతదేశంలోని ప్రముఖ స్కూల్ ఎడ్టెక్ సంస్థ అయిన లీడ్ గ్రూప్, హైదరాబాద్లో శిక్షా అవార్డ్స 202425 యొక్క మూడవ ఎడిషన్లో జాతీయ మరియు దక్షిణ మండల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. దేశంలోని అతిపెద్ద పాఠశాల అవార్డు కార్యక్రమాలలో ఇందులో మొదటిది. లీడ్ గ్రూప్ ద్వారా నిర్వహించబడే శిక్షా అవార్డ్స, విద్యా శ్రేష్ఠత కోసం అవిశ్రాంతంగా కృాషి చేస్తూ, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్న విద్య నిపుణులు మరియు ఉపాధ్యాయులను గుర్తించి, సన్మానించేందుకు ఉద్దేశించినది. ఈ పాఠశాలలు, స్థానం, పరిమాణంతో సంబంధం లేకుండా, జాతీయ విద్యా విధానంకు అనుగుణంగా, బహుముఖ బోధన-అభ్యాస పద్ధతులను తమ తరగతి గదులలో ఖచ్చితమైన ప్రణాళిక, శిక్షణ, పర్యవేక్షణ ద్వారా విజయవంతంగా అమలు చేశాయి. 202425 శిక్షా అవార్డ్లో 2900కు పైగా పాఠశాలలు మరియు 29,000కు పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల అవార్డు విభాగాలలో జాతీయ విజేతలు, జోనల్ విజేతలు మరియు రాష్ట్ర విజేతలు ఉన్నారు. ఈ అవార్డుల కార్యక్రమం ద్వారా భారతదేశ వ్యాప్తంగా 3000కు పైగా పాఠశాల నిపుణులు విద్యావేత్తలను అవార్డులు గుర్తింపుతో సన్మానిస్తున్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్లో 27 పాఠశాలలు, తెలంగాణలో 28 పాఠశాలలు, తమిళనాడు మరియు కర్ణాటకలలో ఒక్కో రాష్ట్రంలో 7 పాఠశాలలు ఉన్నాయి. లీడ్ గ్రూప్ సీఈవో సహ వ్యవస్థాపకుడు సుమీత్ మెహతా మాట్లాడుతూ ... పాఠశాలలు భారతదేశ భవిష్యత్తుకు పునాది. శిక్షా అవార్డ్స... విద్యలో శ్రేష్ఠతను అవిశ్రాంతంగా అనుసరించే సంస్థలను గౌరవిస్తాయి. విజేతలందరికీ నా హృాదయపూర్వక అభినందనలు, వారు ఒక్కొక్క విద్యార్థి ద్వారా భారత విద్యా భవిష్యత్తును రూపొందిస్తున్నారు. వారి పని, నూతన ఆవిష్కరణలు మరియు అచంచలమైన నిబద్ధత, ప్రతి విద్యార్థి అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమీత్ నిర్వహించిన స్కూల్ లీడర్షిప్పై మాస్టర్క్లాస్ కూడా నిర్వహించారు. శిక్షా అవార్డ్స 202425: ఆంధ్రప్రదేశ్ విజేత పాఠశాలలు నాగార్జున మోడల్ స్కూల్ - మెయిన్ బ్రాంచ్, (కడప), విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ (గుంటకల్), అనంతపురం బ్రిలియంట్ ఈఎం స్కూల్, (ప్రతిపాడు), చైతన్య లిటిల్స్ టాలెంట్ స్కూల్, (చిలకలూరిపేట), కాతూరి పబ్లిక్ స్కూల్, (వట్టిచెరుకూరు), సుధాకర్స్ మహిత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, విజయవాడ (అర్బన్) ఓపీ జిందాల్ భారతీ విద్యా మందిర్, (కొత్తవలస) భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్, విశాఖపట్నం (అర్బన్), మహర్షి విద్యా మందిర్ హై స్కూల్, (వేదురుకుప్పం), విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్, (గుంటూరు), సాయి బాలాజీ హై స్కూల్ నెక్ట్సెన్ ఈఎం స్కూల్ (రాజోలు), ఫ్యూచర్ప్రాత్ ఈఎం హై స్కూల్, విజయవాడ (అర్బన్) గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, (వినుకొండ), కేపీఆర్, జేఎల్ సిద్ధార్థ ఈఎం స్కూల్, (ఏలూరు), కామినేని ఈఎం స్కూల్ పిడుగురాళ్ల, (మాచవరం), నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, (తెనాలి), నియోస్ ఐడియల్ స్కూల్, రాజమండ్ర (అర్బన్), స్కాలర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (దాచేపల్లి), ఎస్ఎల్వీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (కిర్లంపూడి), శ్రీ స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ - బ్రాంచ్ 3, (పులివెందుల), యూనివర్సల్ హై స్కూల్ సాయినగర్ (పాలమనేరు), వేదాస్ స్కూల్ - కమలాపురం బ్రాంచ్ (కమలాపురం), విజ్ఞాన్ హై స్కూల్ (గాజువాక), గాయిత్రీ విద్యా మందిర్, (మాకవరపాలెం), లిబర్టీ ఇంగ్లీష్ మీడియం యూపీ స్కూల్ (రాజమండ్రి రూరల్), శిక్షా అవార్డ్స 202425: తెలంగాణ విజేత పాఠశాలలు, భారతీ విద్యాలయ హై స్కూల్, (కూకట్పల్లి), సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్ - శాంతి నగర్ (సంగారెడ్డి), బ్రిలియంట్ అడోనై హై స్కూల్ బ్రాంచ్ 1 (మహేశ్వరం), కృష్ణవేణి టాలెంట్ స్కూల్, (రామగుండం), ఎంఐఎంఎస్ ప్లే అండ్ హై స్కూల్ (మంచిరియల్), వాగ్దేవి హై స్కూల్ పీఎన్ఎం హై స్కూల్ (హైదరాబాద్), సెయింట్ పీటర్స్ హై స్కూల్ (సంగారెడ్డి), సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్ (సంగారెడ్డి) లిటిల్ జీనియస్ స్కూల్ (కోరట్ల), విజ్డమ్ హై స్కూల్ (మెట్పల్లి) అభ్యాస హై స్కూల్ (జగిత్యాల), గీతం హై స్కూల్ -ఎంబీఎన్ఆర్ (మహబూబ్నగర్), కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (రామగుండం), కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (కల్వచెర్ల), సరస్వతి విద్యాలయం (గంగాధర), విజ్ఞాన్ నెక్ట్స జన్ స్కూల్, (హుజూరాబాద్), విశ్వ వికాస్ హై స్కూల్ (నిజామాబాద్), ఎం వి రామన్ స్కూల్ బ్రాంచ్ 2, (దేవరకద్ర), ఎంఐఎంఎస్ ప్రైమ్ స్కూల్ (మంచిరియల్), నవత విద్యాలయం, చందుర్తి, (వేములవాడ), న్యూ బ్రిలియంట్ హై స్కూల్, (అట్టపూర్), సిగ్మా పబ్లిక్ స్కూల్, హన్మకొండ వెంకట సాయి హై స్కూల్ (దేవరకద్ర), సెయింట్ ఆంథోనీస్ డిజి స్కూల్-చింతల్, కీసర ఉషోదయ హై స్కూల్ (నర్సంపేట), విశ్వశాంతి హై స్కూల్ (మంచిర్యాల) శిక్షా అవార్డ్స 202425: తమిళనాడు విజేత పాఠశాలలు: రైస్ సిటీ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ స్కూల్, తిరువిడైమరుదూర్, టైమ్ మెట్రిక్ హయ్యర్ సెకండరీ స్కూల్, పాలయంకోట్టై, విఘ్నేష్ శ్రీ రెంగ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ స్కూల్ (శ్రీరంగం), గోల్డెన్ గేట్స్ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ స్కూల్, (పెరంబలూర్), శ్రీ వైజయంతీ విద్యాలయ మెట్రిక్ హయ్యర్ సెకండరీ స్కూల్ (శ్రీరంగం), శ్రీ విఘ్నేష్ పబ్లిక్ స్కూల్ (సీబీఎస్ఈ), వోరైయూర్తి (రుచిరాపల్లి), సెయింట్ జోసెఫ్ మెట్రిక్ హయ్యర్ సెకండరీ స్కూల్, (తిరుమయం), శిక్షా అవార్డ్స 202425: కర్ణాటక విజేత పాఠశాలలు, చిరెక్ పబ్లిక్ స్కూల్, మధుగిరి, మైత్రీ విద్యానికేతన్ స్కూల్, రామమూర్తి నగర్, ఎంఎం బ్రైట్ స్కూల్, పీణ్య ఐ స్టేజ్, వి బ్లూమ్స డి వరల్డ్ స్కూల్, అనేకల్ ఎల్వీఎస్ విశ్వ చేతన కుడ్లిగి, కుడ్లిగి, స్కాలర్షైన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, బీజాపూర్, ఎంఈఎస్ ఈఎం హై స్కూల్, సిర్సీ

## హైదరాబాద్ జిల్లాలో 653 రేషన్ దుకాణాలద్వారా సన్న బియ్యంను పంపిణీ చేస్తాం-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో, మేజర్న్యూస్ః భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా సన్న బియ్యంను తినాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్నగర్ ఆదర్శనగర్ బస్తీలోగల రేషన్ దుకాణం నె.602,లో సన్న బియ్యంను ఆయన పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లో ఎన్నికల కోడ్వల్ల సన్న బియ్యం పంపిణీని చేయలేక పోయామని, తెల్ల రేషన్కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి మే,1వ తేదినుంచి సన్న బియ్యంను పంపిణీ చేస్తున్నామని, అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులను అందజేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల, గణన సర్వే చేపట్టిందని, ప్రజావాణి ఆప్లికేషన్, రెగ్యూలర్ మండల కార్యాలయంనుంచి వచ్చిన దరఖాస్తులద్వారా రేషన్ కార్డులను ఇచ్చే ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసంపథకంద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి నారాయణగూడలోని గాంధీ కుటీర్వద్ద సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో స్థానిక ఏమ్మెల్యే దానం నాగేందర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కార్పొరేటర్లు విజయారెడ్డి, మహాలక్ష్మి అధికారులతోకల్సి ప్రత్యేకంగా భోజనం చేశారు.

## ఈనెల 5వ తేదినుంచి ఆలియా ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో సమ్మర్ క్యాంపు ప్రారంభం-బానోత్ వేంకటేశ్వర్లు

అబిడ్స్జోన్ ఇన్ఛార్జ్జి, మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ఆదేశాలమేరకు ఎల్.బి. స్టేడియం ఏదురుగాగల ప్రభుత్వ ఆలియా మోడల్ హైస్కూల్లో ఈనెల 5వ తేదినుంచి మే,20వ తేదివరకు ప్రత్యేకంగా సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో ప్రత్యేకంగా డ్యాన్స్, స్పోకెన్ ఇంగ్లీషు, ఆర్ట్స అండ్ క్రాఫ్ట్స, కరాటే, యోగా తదితర ఆటలను నేర్పబడుతు ందని, ఈ క్యాంప్లో కేవలం న్రాంపల్లి జోన్ పరిధిలోగల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6వ తరగతినుంచి 9వ తరగతివరకు చదివే విద్యార్థిని, విద్యార్థులు తగిన అర్హులని, ఇప్పటికే బాల, బాలికల పేర్లను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో నమోదు చేయడం జరిగిందని, వీరంతా ఈనెల 5వ తేదినుంచి ప్రతి రోజు ఉదయం 8.00 గంటలనుంచి 11.00 గంటల వరకు సమ్మర్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని, ప్రతి పాఠశాల నుంచి 10 మందివరకు బాల, బాలికలు హాజరవుతున్నట్లు బానోతు వేంకటేశ్వర్లు పేర్కొన్నారు.



## వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో, మేజర్న్యూస్ః జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున ఏండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు. ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఏండల్లో బయల తిరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12.00 గంటలనుంచి సాయంత్రం 4.00 గంటలమధ్య ఏట్టి పరిస్థితుల్లోను ఇండ్లనుంచి బయటికి రావద్దని ప్రజలకు ఆయన సూచించారు. వడదెబ్బలవల్ల ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆ సమయంలో టీ, ఆల్కాహాల్, కాఫీ, స్వీట్స్, చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని, చెప్పులు లేకుండా బయట నడవవద్దని, చిన్నారులు, వయో వృద్ధులుకూడ ఇంటికే పరిమితం కావాలన్నారు. ప్రతి రోజు సరిపడ తాగునీరును తాగాలని, వదులుగానున్న దుస్తులును ధరించాలని, గొడుగు, టోపిని తప్పకుండా ఉంచుకోవాలన్నారు. అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండిపోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరంవంటి లక్షణాలు కనిపిస్తే, సమీప ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంప్రదించాలని, లేదా 108కు ఫోన్ చేసి, చికిత్స, అవసరమైన మందులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వెంకటేశ్వర నగర్ డివిజన్ లో గౌరీ శంకర్ కాలనీ ఉదయ్ నగర్ లలో గల రేషన్ షాపులలో తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియాన్ని పంపిణీ చేసిన టి పి సి సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి . ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్ /హైదరాబాద్**

## గ్రామ స్థాయిలో బిసి ఉద్యమం బలోపేతం

### కొల్లాపూర్లో రాష్ట్ర నాయకుల పర్యటన

వనస్థలిపురం, మేజర్న్యూస్ః బిసిల అభ్యున్నతి, సంక్షేమం, హక్కుల సాధన కోసం 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి జెఏసి ఆధ్వర్యంలో ఈనెల 5 వ తేదీన కొల్లాపూర్ నియోజకవర్గంలో మండల స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జె.ఎ.సి నాయకులు కాశన్నయాదవ్, సలేశ్వర్, కురుమయ్య లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు చిన్నంబావి మండల కేంద్రంలో మధ్యాహ్నం 1 గంటలకు పెంట్లపల్లి మండల కేంద్రం, సాయంత్రం 4 గంటలకు పెద్ద కొత్తపల్లి పాత ఎమ్.ఆర్.ఓ కార్యాలయం వద్ద సమావేశాలు జరుగుతాయని వారు తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా జె.ఎ.సి రాష్ట్ర నాయకులు డా. దాసరి అజయ్కుమార్ యాదవ్, పెజ్జేటి మల్లికార్జున్ ముదిరాజ్, శివార్చక విజయ్కుమార్లు పాల్గొంటారు. ఆయా మండలాల లోని బిసి కుల సంఘాల నాయకులు విధ్యార్థి, యువజన, మహిళా మేధావి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాలను జయప్రదం చేయాలని 42 శాతం బిసి రిజర్వేషన్ల జె.ఎ.సి కొల్లాపూర్ నియోజకవర్గం నాయకులు మేకల రాములు యాదవ్, శాలీశ్వర్, కురువ మంతయ్య, కుర్మయ్య, కాశన్న యాదవ్, మేకల సాయిలు, సుధాకర్ ఉరి, బ్రహ్మాచారిలు పిలుపునిచ్చారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ విద్యార్థుల ప్రభంజనం

## విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపదవ తరగతి పరీక్షా ఫలితాలలో దిల్‌సుఖ్‌నగర్ శ్రీ చైతన్య విధ్యార్థులు సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యుత్తమ ఫలితాలు నమోదు చేసిన విధ్యా సంస్థగా శ్రీ చైతన్య పాఠశాలలు మరోసారి తమ అధిపత్యాన్ని నిరూపించుకున్నారు. ఈ మేరకు దిల్‌సుఖ్‌నగర్ విధ్యార్ధులతో శనివారం కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని దిల్‌సుఖ్‌నగర్ జోనల్ ఏ.జి.యం సతీష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ.జి.యం సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విధ్యార్ధిగా తమ విధ్యార్ధి వి. రాజశ్రీ, 594/600 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.



దిల్‌సుఖ్‌నగర్ శ్రీ చైతన్య బ్రాంచ్ విధ్యార్ధులైన ఎ. విశ్వనాద్, 585/600, యు. గ్రూష్మ, 584/600, ఎమ్. లోహితలక్ష్మి, 581, 575కు పైగా ఎనిమిది మంది విధ్యార్ధులు మార్కులు సాధించి 99.15 శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. పదవ తరగతి పరీక్షలతో పాటు ఐఐటి, జెఈఈ, నీట్ వంటి అత్యున్నత స్థాయి పోటీ పరీక్షలలో తమ విధ్యార్ధులను అత్యుత్తమంగా తీర్చి దిద్దడమే తమ సంస్థ లక్ష్యం అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విధ్యార్ధులను అందుకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభిన ందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ వెంకట్‌రెడ్డి, కో ఆర్డినేటర్ జితేందర్, ప్రిన్సిపాల్ ఉమ, డీన్ శ్రీను, ఎ.ఓ మల్లేష్, సి బ్యాచ్ ఇన్‌ఛార్జ్ నవీన్, పదవతరగతి ఇన్‌చార్జ్ శివకుమారి, ఐపియల్ ఇన్‌చార్జ్ పద్మజ, ప్రైమరీ ఇన్‌చార్జ్ జెరీనా, పి.ఈ.టి లు, ఉపాధ్యాయ బృందం విధ్యార్ధులు తల్లిదండ్రులు ర్యాలీలో పాల్గొని వారి విజయోత్సవాన్ని వ్యక్తం చేశారు.

# ఎ.సూర్యవర్ధనికి గణితంలో పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎ.సూర్యవర్ధని డాక్టరేట్ కు అర్హత సాధించారు. పారాడిస్ట్రిబ్యూ టివ్ లాటికాయిడ్స్ అనే అంశంపై అద్భుతమైన సిద్ధాంత వ్యాసాన్ని ఆమె సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. రామకోటేశ్వరరావు, సహ మార్గదర్శి వీఐటీ ఏపీ వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. రవికుమార్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సూర్యవర్ధని పరిశోధన లాటిస్ సిద్ధాంతం యొక్క లోతులను అన్వేషించడంతో పాటు గణితం, కంప్యూటర్ సైన్స్, లాజిక్, ఇంజనీరింగులో సుదూర అనువర్తనాలు కలిగినదని తెలిపారు. ఆమె అధ్యయనం డిస్ట్రిబ్యూటివ్ లాటిస్లు, బిర్కాఫ్ వ్యవస్థలను సాధారణీకరించే ఒక నూతన బీజగణిత నిర్మాణాన్ని పరిచయం చేస్తుందన్నారు. గణిత క్రమం, సోపాన క్రమం, ఆప్టిమైజేషన్ నమూనాలను బాగా అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా, ఆమె బిర్కాఫ్ సిద్ధాంతాన్ని ఉపయోగించి అసోసియేటివ్ పారాడిస్ట్రిబ్యూటివ్ లాటికాయిడ్ల కోసం సబ్ డైరెక్ట్ ప్రాతినిధ్య సిద్ధాంతంతో పాటు సంక్లిష్టమైన గణిత విశ్లేషణ కోసం సరళీకృత విధానాలను అందించిందని వివరించారు. డాక్టర్ సూర్యవర్ధని సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించడానికి, అధునాతన విద్యా కార్యకలాపాల ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి గీతం కట్టుబడి ఉందన్నారు.

# కేతేశ్వర్ మహారాజ్ ప్రజలకు ధార్మిక మార్గదర్శకులు

- యువత సనాతన ధర్మ విలువలు నేర్పించడంలో కేతేశ్వర్ మహారాజ్ సేవలు చిరస్మరణీయం
- భారతీయ జనతా పార్టీ మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 03): వేదాలు, శాస్త్రాలు పురాణాలు తదితర హిందూ గ్రంధాలలో కేతేశ్వర్ మహారాజ్ కు విశేష పాండిత్యం ఉందని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. యువతకు సనాతన ధర్మ విలువలు నేర్పించడంలో కేతేశ్వర మహారాజ్ సేవలు చిరస్మరణీయమని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు. శనివారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాభవన్ లో భాగ్యనగర్ సికింద్రాబాద్ రాజ్ పురోహితుల సమాజం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కేతేశ్వర్ మహారాజ్ పుణ్యతిథి సందర్భంగా నిర్వహించిన సమరోహంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందేల శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరై మహారాజుల చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అందేల శ్రీరాములు మాట్లాడుతూ... శ్రీ శ్రీ కేతేశ్వర్ మహారాజ్ ప్రజలకు ధార్మిక మార్గదర్శ కులుగా నిలిచారని, వేదాలు శాస్త్రాలు పురాణాలు తదితర హిందూ గ్రంథాలలో ఆయనకు విశేష పాండిత్యం ఉండేదని తెలిపారు. సమాజంలోని యువతకు సనాతన ధర్మ విలువలు నేర్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. సమసమాజ ఐక్యత కోసం వారు అనేక గ్రామాలలో పట్టణాలలో సత్సంగాలు, సామూహిక పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి సామాజిక బంధాన్ని బలపరిచారని తెలిపారు. సమాజంలో సేవ చేయడమే లక్ష్యంగా పనిచేశారని ఆయన కీర్తిని కొనియాడారు. మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అనేక మంది యువకులు ధార్మిక మార్గంలో అడుగులు వేశారని వారి సేవలు జీవన మార్గం రాజ్ పురోహిత సమాజానికే కాదు భారతీయ సంస్కృతికి కూడా గొప్ప ఆస్తి అని ఈ సందర్భంగా కేతేశ్వర్ మహారాజ్ ని స్మరించుకోవడం అందరి బాధ్యతగా భావించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రాజ్ పురోహిత సమాజ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ఎందరో వక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు చైర్మన్‌తో కూడిన కమిటి ఏర్పాటు చేయాలి

- పరిషత్ పరిపుష్టి చేకూర్చే విధంగా నిధులు మంజూరు చేయాలి
- ముక్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరిన బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు ఇంత వరకు చైర్మన్‌తో కూడిన కమిటిని ప్రభుత్వం వేయలేదు. పరిషత్ ఇచ్చిన భరోసా మీద విదేవీ విద్యలో ఉన్న విధ్యార్ధులకు ఇంత వరకు రెండవ సంవత్సరానికి ఆర్ధిక సహాయం అందలేదు. ఇతర స్కీములన్ని మరుగున పడిపోయాయి. కొద్దో గొప్పో నిధులు మంజూరయినా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉన్నట్లు తెలుస్తోందని బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. విధ్యార్ధుల తల్లిదండ్రులు స్థానిక బ్రాహ్మణ సంఘాలను సంప్రదించినా సంఘాల వారి దగ్గర గూడ సరైన సమాచారం లేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిపోయినా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ఇంత వరకు చైర్మన్ నియమించకపోవడం శోచనీయమని వారు వాపోయారు. ఇదే విషయమై పలు బ్రాహ్మణ సంఘాలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి పరిషత్ పరిపుష్టి చేకూర్చే విధంగా ఒక కమిటిని వేసి తగిన నిధులు మంజూరు చేయాలని బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ కోరుతుందని అసోసియేషన్ అధ్యక్షులు పోచంపల్లి శ్రీధర్‌బాబు, నందిరాజు లక్ష్మినారాయనలు కోరారు.

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన హ్యాపీ స్కాలర్స్ విద్యార్థులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 03): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని హ్యాపి స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ పట్టి ఆనంద్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు ప్రస్తుత సమాజ పరిస్థితులను సైతం వివరిస్తూ వారిని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఫలితాల్లో 545/600, తబుస్సం సుల్తానా 504/600, కావ్య 502/600, పి.వినయ్ 501/600 లతో సత్తా చాటారు. ఈ మేరకు విద్యార్థులను అభినందించారు.

# నెమలికి నేర్పిన నడకలివి...

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నెమలికి నేర్పిన నడకలివి శీర్షికన సినిగీతలహరి త్యాగరాయ గానసభలొ జరిగింది. ఘంటశాల సంగీత కళా భారతి సంస్థ ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది. త్రినాద్ రావు చంద్రశేఖర్ గౌ ర్తి అతిధులుగా హాజరయ్యారు. జానకి వుట్టిన రోజును వురస్కరించుకుని ఈ వేడుక జరిగింది. ఎం. వంశీకృష్ణ దేవరాయలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సురేష్ వేలు సుకుమార్ జానకి శోభా గుణ శంకర్ విజయ్ మండపాక బాల కృ ష్ణ వీణ నీరజ శ్వేతా..పాటలు ఆలపించారు.

## ఇంటర్ విద్యార్థి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు,మేజర్ న్యూస్ ( మే 03): ఇంటర్‌లో ఫెయిల్ అయి ఆత్మహత్య చేసుకున్న మల్లెపల్లి పూజశ్రీ కుటుంబాన్ని మాజీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన మల్లెపల్లి పూజశ్రీ ఇంటర్ ఫెయిల్ అయ్యానని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతూ మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితారెడ్డి శనివారం దెబ్బడగూడ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ దేరంగుల జంగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్, నాయకులు సురసాని రాజశేఖర్‌రెడ్డి, రామిడి రామ్‌రెడ్డి, తాండ్ర ఇందిర, దేవేందర్, పొట్టి ఆనంద్, పిట్టల పాండు, తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, ముఖీం తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల పల్లి గ్రామం నుండి రోడ్డు కిరువైపుల చెట్లను నాటిన సలీమ్ పటేల్

జిల్లేడు– చౌదరి గూడెం, మేజర్ న్యూస్: ( మే.:4): చౌదరి గూడెం మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం ఆ గ్రామానికి చెందిన సలీమ్ పటేల్ చెట్లను నాటి ఇంచారు. గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం కింద చెట్లను నటుతున్న సమయంలో సలీమ్ పటేల్ ఆ చెట్లను నాట వద్దని చెప్పి అతను ప్రైవేటు నుండి ఆంధ్రప్రదేశ్ లో నీ పశ్చిమ గోదావరి జిల్లాలోని కడియం నర్సరీ, నుండి మరియు అప్పటి మెదక్ జిల్లాలో నీ సంగారెడ్డి నుండి భారీ ఎత్తున, మర్రి చెట్టు లు, మామిడి, రాగి. చింత చెట్టు లను, అల్లనేరెడు, వేప చెట్లను దాదాపు అప్పట్లో లక్ష రూపాయల తో సలీమ్ పటేల్ తెచ్చారని ఆ గ్రామ బంగారు అంజయ్య ఓ ప్రకటనలో తెలిపారు. సలీమ్ పటేల్ పౌన్ డేస్ శాన్ ద్వారా తెచ్చారు. గ్రామానికి చెందిన కొందరు నాయకులు ముందుకు వచ్చి మేము కూడా డొనేషన్ చేస్తామని అన్నారు. మొక్కలను నా టి న తరువాత సొంత కర్చులతో ట్రాక్టర్ తో నీళ్ళు పోయించారు. ప్రస్తుతం ఆ రోడ్డు మీద వెళ్తున్నా వారు ఆ చెట్ల కింద సేద తీర్చుకుంటున్నా రు. సలీమ్ పటేల్ కు కొంత మంది వారికి ఎంతో కొంత తోచిన కాడికి 30. వేల రూపాయల వరకు ఇచ్చారని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో మంగు నవీన్ రావు, పట్వారీ రాములు, కక్కునురి బాల్ రాజు గుప్త, పి. బి. సమెల్, డాక్టర్ రాములు, పిట్ట ప్రేమ్ కుమార్. ఎం పి టి సి పిట్ట రజిత వెంకటయ్య. హైమాధ్. బంగారు పాపయ్య. బంగారు పోచయ్య. వడ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నా రని బంగారు అంజయ్య వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.